@vaartanews @mvnewstv www.mivaartanews.com
TGBIL/25/A0512
LN MEDIA PUBLICATION PVT LTD
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
బుధవారం
07 అక్టోబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్
MANA MI VARTA NEWS
సంపుటి : 02
సంచిక :95
పేజీలు : 12 వెల : 5/-




PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE |

# త్వరగా తేల్చండి

## సర్వేలో 45 ఎకరాల భూమి తేడా ఉన్నట్టు గుర్తింపు



- ఎర్రవల్లి భూములపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష...
- కేసీఆర్ కుటుంబానికి నోటీసులు!
- ఎర్రవల్లిలో మిగతా 45 ఎకరాలు ఎక్కడ ఉందో తేల్చండి
- అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశం
- రికార్డులు సమర్పించాలని కేసీఆర్ కుటుంబానికి నోటీసులు
- అదే భూమిలో అమరవీరుల కాలనీ నిర్మాణానికి ఆదేశం
- రెండు గ్రామాల్లో సర్వే వివరాలను సీఎంకు తెలిపిన అధికారులు
- జూన్ 2 నాటికి నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు సూచన

హైదరాబాద్

ఎర్రవల్లి, వెంకటాపురం భూములపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. 2 గ్రామాల్లో సర్వే వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఎర్రవల్లి సర్వే నెంబర్ 325లో రికార్డుల ప్రకారం 388 ఎకరాల భూమి ఉండగా క్షేత్రస్థాయిలో సర్వేలో మాత్రం 343 ఎకరాలు మాత్రమే ఉందని అధికారులు తెలిపారు. మిగతా 45 ఎకరాలు ఎక్కడుందో తేల్చాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి, వెంకటాపురం గ్రామాల భూముల సర్వే నివేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎర్రవల్లిలోని సర్వే నంబర్ 325లో రెవెన్యూ రికార్డుల ప్రకారం 388 ఎకరాలు ఉండగా, క్షేత్రస్థాయి సర్వేలో కేవలం 343 ఎకరాలు మాత్రమే ఉన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. దీంతో గల్లంతైన 45 ఎకరాల భూమి ఎక్కడుందో వెంటనే గుర్తించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ భూమిని గుర్తించేందుకు ఎర్రవల్లి, వెంకటాపురం గ్రామాలకు సర్వే నోటిఫికేషన్లు జారీ చేయాలని సీఎం ఆదేశాలు - మిగతా 11లో



## ప్రభుత్వ అధినేతగా 25ఏళ్లు

- మోదీని ప్రశంసించిన కేబినెట్
- కీలక ప్రతిపాదనలకు ఆమోదం
- 'దేశమే ప్రథమం, పౌరుడే తొలి ప్రాధాన్యం' అనే సూత్రంతో ముందుకు వెళున్నారని ప్రశంస
- మూడు లోక్‌సభ ఎన్నికల్లోనూ వరుసగా విజయాలు సాధించారని గుర్తు చేసిన కేబినెట్
- చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ఈక్విటీ పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా 10వేల కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసే ప్రతిపాదనకు ఆమోద ముద్ర
- ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు

# నేడే చివరి రోజు

- ఎస్ఐఆర్ - నేటితో ముగియనున్న అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు
- ఎస్ఆర్ఐలో అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు నేటితో ముగియనుంది
- రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఏడున్నర లక్షల దరఖాస్తులు రాగా అందులో హైదరాబాద్ కోర్ అర్బన్‌లోనే 4,64,685 ఉన్నాయి.



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో మరో దశ నేటితో ముగియనుంది. అభ్యంతరాలు, క్లెయిమ్‌ల దరఖాస్తులకు నేడే చివరి రోజు. ఆగస్టు 17న ముసాయిదా జాబితా ప్రకటించిన ఎన్నికల కమిషన్ అదే రోజు నుంచి అభ్యంతరాలు, క్లెయిమ్‌లు స్వీకరిస్తోంది. ఎన్యుమరేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 73.39 వేల ఓట్లు పోయాయి. వాటిపై ఇవాళ్టి వరకు రాష్ట్రవ్యాప్తంగా 7,56,180 అభ్యంతరాలు, క్లెయిమ్‌లు వచ్చినట్లు సీఈవో కార్యాలయం తెలిపింది. అందులో క్యూర్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల నుంచే 4,64,685 ఉన్నాయి. హైదరాబాద్ జిల్లాలో 2,65,788 అభ్యంతరాలు, క్లెయిమ్‌లు రాగా రంగారెడ్డి జిల్లాలో 1,06,608 మేడ్చల్ మల్కాజిగిరిలో 92,289 వచ్చాయి. - మిగతా 11లో

# కరవు కోరల్లో మండలాలు



- తెలంగాణలో కరవు పరిస్థితులు..
- 320 మండలాల్లో తీవ్ర దుర్భిక్షం
- తెలంగాణలో 320 మండలాల్లో తీవ్ర కరవు పరిస్థితులు
- ఎల్ నినో ప్రభావంతోనే ఈ పరిస్థితి అని ప్రాథమిక అంచనా
- సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు సీఎస్ ఆదేశం
- కరవుపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్న ప్రభుత్వం
- కేంద్ర సాయం కోరేందుకు ఢిల్లీకి వెళ్లనున్న మంత్రుల బృందం

హైదరాబాద్

ఎల్ నినో ప్రభావంతో తెలంగాణలో కరవు తీవ్రత ఆందోళనకరంగా మారింది. ప్రాథమిక అంచనాల ప్రకారం, రాష్ట్రంలోని 18 జిల్లాల్లో గల 320 మండలాల్లో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నట్లు అధికారులు మంగళవారం వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 621 మండలాలు ఉండగా, అందులో సగానికి పైగా మండలాలు కరవు కోరల్లో చిక్కుకున్నట్లు స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులపై తక్షణమే సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జజూ అధికారులను ఆదేశించారు. డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రణాళిక, రెవెన్యూ, భూగర్భ జల, వ్యవసాయం, పంచాయతీ రాజ్ వంటి వివిధ శాఖల నుంచి పూర్తి సమాచారాన్ని - మిగతా 11లో

## విపక్షాల 'సేవ్ డెమొక్రసీ' పాదయాత్ర

- ఈసీ కార్యాలయం ముట్టడికి ఇండీ కూటమి ఎంపీల పిలుపు
- పలు ప్రాంతాల్లో ఇంటర్నెట్, మొబైల్ డేటా బంద్
- పలువురు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాల్సిందే: రాహుల్ గాంధీ
- సేవ్ డెమొక్రసీ పేరుతో ఢిల్లీలో విపక్ష ఎంపీల ర్యాలీ
- సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్

రోడ్డుపై బైఠాయించిన ఎంపీలు- రాహుల్, ప్రియాంక అరెస్ట్





## భారత వాయుసేన నూతన చీఫ్‌గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్

- భారత వైమానికదళం కొత్త అధిపతిగా అశుతోష్ దీక్షిత్
- వైమానికదళంలో 4 దశాబ్దాలుగా అశుతోష్ దీక్షిత్ సేవలు
- అక్టోబర్ 31 బాధ్యతలు స్వీకరణ

### వచ్చే నెల నుంచి మరింత పెరగనున్న

# కరెంట్ బిల్లు



- విద్యుత్ వినియోగదారులపై 'ట్రూ-అప్' ఛార్జీల భారం
- రెవెన్యూలోటును భర్తీ చేసేందుకు ట్రూ-అప్ పేరుతో మొత్తం రూ.7,635.22 కోట్లను వినియోగదారుల నుంచి వసూలు
- చేసుకునేందుకు డిస్కంలకు ఈఆర్‌సీ అనుమతినిచ్చింది
- ఈ మేరకు డిస్కంలు వినియోగదారుల నుంచి వసూలు చేయనున్నాయి.
- కొత్తగా రైతు డిస్కం ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో ఈ పిటిషన్లను కొంతకాలం పెండింగ్ పెట్టాలని ప్రభుత్వం ఈఆర్‌సీకి గత మార్చిలో విజ్ఞప్తి
- సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా తాజాగా మళ్లీ ఈఆర్‌సీ ఆదేశాలు జారీ

హైదరాబాద్

తెలంగాణలో విద్యుత్ వినియోగదారుల నుంచి రూ.5,420.23 కోట్ల ట్రూ-అప్ ఛార్జీలను వసూలు చేసుకునేందుకు డిస్కంలకు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీ ఈఆర్‌సీ) అనుమతినిచ్చింది. ఈ మేరకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. 2022-23లో విద్యుత్ కొనుగోలుకు అదనంగా ఖర్చు చేసిన సొమ్ముకు 2023-24కు సంబంధించి ఏర్పడే రెవెన్యూ లోటును కలిపి ట్రూ-అప్ పేరుతో మొత్తం రూ.7,635.22 కోట్లను వినియోగదారుల నుంచి వసూలుకు అనుమతించాలని కోరుతూ 2025 నవంబర్ 10న ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ డిస్కంలు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలిలో పిటిషన్లు దాఖలు చేశాయి. పిటిషన్లపై బహిరంగ విచారణ - మిగతా 11లో

## మోదీ, షా, సీఈసీ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారు



- వారు చేసింది దేశద్రోహమే: రాహుల్ గాంధీ
- మోదీ, షా, భగవత్, సీఈసీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు
- వీరు ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశారని మండిపాటు
- లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో మాట్లాడటానికి ఈసీకి ఉన్న అభ్యంతరం ఏంటని ప్రశ్నించిన రాహుల్?

# సంపాదకీయం

## ఆందోళన కల్గిస్తున్న యువకుల మరణాలు

ఇటీవల కాలంలో పురుషుల మరణాలు పెద్ద సంఖ్యలో చోటుచేసుకుంటున్నాయని తాజాగా ఓ అధ్యయనం వెల్లడించింది. మహిళలతో పోలిస్తే పురుషుల మరణాలు ఆందోళనకర రీతిలో పెరుగుతున్నట్టు పేర్కొంది. ముఖ్యంగా 15 నుంచి 64 ఏళ్ల మధ్య వయసు గల పనిచేసే, కుటుంబాలను పోషించే వయస్సు ఉన్న పురుషులలో ఈ తేడా అత్యంత తీవ్రంగా ఉందని తెలిపింది. నివేదిక ప్రకారం.. తమిళనాడులో గతేడాది నమోదైన మొత్తం మరణాల్లో 4,01,860 పురుషులు కాగా, 2,91,347 మహిళలు ఉన్నారు. మహిళల కంటే పురుషుల మరణాలు ఏకంగా 1,10,513 ఎక్కువ. గత మూడేళ్లుగా పురుషులు, మహిళల మరణాల మధ్య వ్యత్యాసం లక్షకు పైగానే ఉండటం గమనార్హం. 2023లో 1.10 లక్షలు, 2024లో 1.07 లక్షలు, 2025లో 1.11 లక్షలు.వీరిలో దాదాపు 86 శాతం (94,792 మరణాలు) తమ జీవితంలో అత్యంత కీలకమైన ఉత్పాదక దశలో ఉన్నవారే కావడం మరింత ఆందోళనకరం. ప్రజారోగ్య శాఖ డైరెక్టరేట్ ఓ మెడికల్ జర్నల్‌లో ప్రచురించిన 2018–2022 మధ్య పౌర నమోదు వ్యవస్థ డేటా విశ్లేషణ ప్రకారం.. ప్రతి జిల్లాలో 15 ఏళ్ల వయస్సు దాటినవారిలో మహిళల కంటే పురుషుల మరణాలే ఎక్కువగా ఉన్నాయని తేలింది.నేషనల్ హెల్త్ సిస్టమ్స్ రిసోర్స్ సెంటర్ మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ప్రజారోగ్య నిపుణుడు డాక్టర్ టి. సుందరరామన్ మాట్లాడుతూ.. ఈ గణాంకాలు కేవలం జనాభాకు సంబంధించినవి మాత్రమే కాదని అన్నారు. “చాలా చిన్న వయసులో కుటుంబాలు తండ్రులను కోల్పోతున్నాయి. మహిళలు వితంతువులవుతున్నారు. యువత జీవితాలను కాపాడటానికి మనం పెట్టుబడులు పెట్టాలి” అని ఆయన అన్నారు.గతేడాది 15 నుంచి 24 ఏళ్ల మధ్య వయస్కుల్లో పురుషులు 9,167 మంది, మహిళలు 4,461 మంది ప్రాణాలు కోల్పోయారు. 25 – 34 ఏళ్ల మధ్య వయస్కుల్లో పురుషులు 17,135, మహిళలు 6,177.. 35 – 44 ఏళ్ల మధ్య వయస్కుల్లో పురుషులు 31,585, మహిళలు 11,406 మంది, 45 – 54 ఏళ్ల మధ్య మహిళల కంటే పురుషుల మరణాల సంఖ్య 28,474 ఎక్కువ. 55 – 64 ఏళ్లలో మహిళల కంటే 30,475 మరణాలు ఎక్కువ కాగా.. 70 ఏళ్లు దాటిన తర్వాత ఈ వ్యత్యాసం తగ్గింది. పురుషులు 1,55,093 మంది చనిపోతే.. మహిళలు 1,50,545 మంది ప్రాణాలు కోల్పోయారు.ప్రజా ఆరోగ్య నిపుణుల విశ్లేషణ ప్రకారం పురుషుల మరణాలకు యువతలో ప్రమాదాలు, ఆత్మహత్యలు: రోజుకు సగటున 50 మందికి పైగా రోడ్డు ప్రమాదాల్లోనూ, అంతే సంఖ్యలో ఆత్మహత్యల వల్ల మరణిస్తున్నారు. గుండె జబ్బులు, పక్షవాతం, కిడ్నీ వైఫల్యం, మధుమేహం, శ్వాసకోశ వ్యాధులు, అలాగే పొగాకు, మద్యం వాడకం వల్ల వచ్చే తీవ్ర అనారోగ్యాలు.మహిళలకు గర్భధారణ, ప్రసవానంతరం ఆరోగ్య పరీక్షలు క్రమంగా జరుగుతాయి. కానీ చాలామంది పురుషులు 40 ఏళ్లు వచ్చే వరకు ఎలాంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం లేదు. తమిళనాడులో నమోదైన మొత్తం 6,93,207 మరణాలలో కేవలం 2,80,856 మరణాలు (41%) మాత్రమే వైద్యపరంగా ధ్రువీకరించనవి. పురుషుల మరణాలలో 42%, మహిళల మరణాలలో 38% మాత్రమే మెడికల్ సర్టిఫికేషన్ పొందాయి.ఆ రాష్ట్రంలో ప్రతి 10 మరణాల్లో 6 ఆసుపత్రుల వెలుపలే జరుగుతున్నాయి. ఆసుపత్రుల బయట జరిగే మరణాలకు గల ఖచ్చితమైన కారణాలను తెలుసుకోవడానికి ‘వెర్బల్ అటాప్సీ’ వంటి విధానాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.స్వీడన్‌లో 2025లో 46,000 మంది పురుషులు, 46,200 మంది మహిళలు మరణించారు. అక్కడ మరణాల సంఖ్య ఇరు వర్గాల్లో దాదాపు సమానంగా ఉన్నప్పటికీ, స్వీడన్‌లో కేవలం 10% మరణాలు మాత్రమే 65 ఏళ్ల వయస్సు కంటే ముందు జరుగుతాయి. అదే మన దేశంలో అయితే 42% మరణాలు 65 ఏళ్ల కన్నా ముందే సంభవిస్తున్నాయి.దీర్ఘకాలిక వ్యాధులు, రోగాలను గుర్తించేందుకు ఇంటి వద్దకే వైద్య సేవలు, నిర్మాణ కార్మికులకు హెల్త్ చెకప్‌లు అందిస్తున్నారు. కూలీ కోల్పోతామనే భయంతో పగటిపూట ఆసుపత్రులకు రాని పురుషుల కోసం సాయంత్రం వేళల్లో క్లినిక్‌లను నిర్వహిస్తున్నారు. ఇక్కడ బీపీ, షుగర్ తనిఖీలు చేస్తున్నారు. ఉపాధి కోసం ద్విచక్రవాహనాలపై ప్రయాణించే పురుషుల భద్రత దృష్ట్యా రోడ్డు భద్రతా చర్యలను తీవ్రతరం చేయాల్సిన అవసరం ఉంది. పురుషుల అకాల మరణాలను నివారించడం అనేది కేవలం వారి ఆరోగ్య సమస్య మాత్రమే కాదని, అది కుటుంబ ఆర్థిక భద్రతకు. మహిళలు, పిల్లల భవిష్యత్తుకు రక్షణ అని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# ఓటుకు భరోసా ఎవరు?



ఓటు ప్రజాస్వామ్యంలో ఒక సాధారణ గుర్తు కాదు. అది పౌరుడి రాజకీయ హక్కుకు, సమానత్వానికి, పాలనలో భాగస్వామ్యానికి ప్రతీక. అందుకే ఓటర్ల జాబితా రూపకల్పన నుంచి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశపై ప్రజలకు విశ్వాసం ఉండటం ప్రజాస్వామ్యానికి ప్రాథమిక అవసరం. ఆ విశ్వాసం దెబ్బతింటే సమస్య ఒక పార్టీకి, ఒక ఎన్నికకు లేదా ఒక అధికారికి మాత్రమే పరిమితం కాదు. అది మొత్తం ప్రజాస్వామ్య వ్యవస్థ విశ్వసనీయతకు సంబంధించిన ప్రశ్నగా మారుతుంది. అసలు ప్రజాస్వామ్య ప్రశ్న–‘సర్’ ప్ర క్రియ ఎంత పారదర్శకంగా, న్యాయబద్ధంగా, ప్రజలు స్వయంగా ధ్రువీకరించగలిగే విధంగా కొనసాగుతున్నది అనేదే. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ఎన్నికల పర్యవేక్షణ, నియంత్రణ, దిశానిర్దేశం వంటి విస్తృత బాధ్యతలను ఎన్నికల సంఘానికి అప్పగించింది. ఎన్నికల సంఘం కూడా తనను స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థగా పేర్కొంటున్నది. ఈ అధికారంతోపాటు ప్రజల విశ్వాసాన్ని కాపాడే బాధ్యత కూడా ఉంటుంది. ఎన్నికల సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా గానీ, వ్యతిరేకంగా గానీ వ్యవహరించకూడదు. రాజ్యాంగ నిర్మాణ ప్రక్రియలో ప్రాథమిక హక్కులు, రాజకీయ స్వేచ్ఛ వంటి అంశాలపై జరిగిన చర్చలు మన ప్రజాస్వామ్య దృక్పథానికి పునాది వేశాయి. నేటి చర్చ కేవలం ఒక ఎన్నికల కమిషనర్ వ్యక్తిగత వ్యవహారం కాదు. ఇది ఎన్నికల సంస్థాగత స్వతంత్రత, పౌరుడి ఓటు హక్కు, ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసానికి సంబంధించిన ప్రశ్న. ఎస్ఐఆర్‌పై వచ్చిన ఆరోపణలను అవి రాజకీయ ఆరోపణలేనని వెంటనే కొట్టిపారేయడం సరికాదు. ప్రజాస్వామ్యానికి సరైన మార్గం–ఆరోపణలను ఆధారాలతో పరీక్షించడం, ఫలితాలను ప్రజల ముందుంచడం. ఏ ప్రాంతంలో ఎంతమంది ఓటర్లు తొలగింపునకు గురయ్యారు? కారణాలేంది? ఎంతమంది కొత్త ఓటర్లుగా చేరారు? సంబంధిత వ్యక్తులకు నోటీసులు, అభ్యంతరాలు, అప్పీల్‌కు తగిన అవకాశాలు కల్పించారా? తుది జాబితాలో ఎన్ని మార్పులు జరిగాయి? ఈ ప్రశ్నలకు స్పష్టమైన గణాంకాలతో సమాధానాలు రావాలి. ఇది ఎన్నికల సంఘాన్ని బలహీనపరుచడం కాదు. ప్రజలకు సమాచారాన్ని అందించడం ద్వారా దాని విశ్వసనీయతను బలోపేతం చేయడం. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేస్తే సమస్య మొత్తం పరిష్కారమవుతుందని భావించడం కూడా సరైంది కాదు. ఒక వ్యక్తి స్థానంలో మరొకరు రావడం ద్వారా వ్యవస్థాగత లోపాలు తొలగిపోవు. వ్యక్తి మార్పు కంటే వ్యవస్థాగత జవాబుదారీతనం ముఖ్యం. అదే సమయంలో రాజ్యాంగ సంస్థపై తీవ్రమైన ఆరోపణలు వచ్చినప్పుడు మౌనం సమర్థవంతమైన సమాధానం కాదు. ప్రజలకు వివరణ ఇవ్వడం సంస్థ బలహీనత కాదు; అది ప్రజాస్వామ్య బాధ్యత. ప్రజా నిరసనలను పక్కదారి పట్టించేందుకు ఇతర అంశాలను ముందుకు తేవడం కంటే, ప్రజా ప్రాముఖ్యత కలిగిన ప్రశ్నలకు ప్రత్యక్షంగా సమాధానం ఇవ్వడం ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య పద్ధతి. అదే సమయంలో ఆధారాలతో ప్రజల ముందుంచాలి. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికే కాదు–విమర్శించే ప్రతి వర్గానికీ ఆధారబద్ధత, బాధ్యత అవసరం. ‘సర్’పై వచ్చిన ఆరోపణల ను స్వతంత్రంగా, పారదర్శకంగా, ఆధారాలతో పరిశీలించాలి. అవసరమైతే ఓటర్ల జాబితాలపై నియోజకవర్గాల వారీగా ఆడిట్ నిర్వహించాలి. ఎన్నికల కమిషన్ మౌనం సమాధానం కాదు. తీర్పు కూడా కాదు. ప్రజాస్వామ్యానికి అవసరమైనది వ్యక్తులపై అంధ విశ్వాసం కాదు–వ్యవస్థలపై ప్రజల నమ్మకం. ఆ నమ్మకానికి పునాది పారదర్శకత, స్వతంత్రత, జవాబుదారీతనం. ఓటరు తన పేరు ఓటర్ల జాబితాలో ఉన్నదని, తన ఓటు తనదేనని, అది సక్రమంగా లెక్కించిందని విశ్వసించినప్పుడే ఎన్నిక ప్రజల తీర్పుగా నిలుస్తుంది. ఆ విశ్వాసాన్ని కాపాడటం ఎన్నికల సంఘం తక్షణ బాధ్యత.

# పోటెత్తిన ఆందోళనలు

‘విప్లవాల యుగం మనది..విప్లవిస్తే జయం మనది’ అని నినదిస్తూ 19వ శతాబ్ది నుంచి 20 శతాబ్దం చివరి దశకం దాకా సాగిన వామపక్ష ఉద్యమాలు చల్లబడ్డాయి. సర్వే సర్వత్రా స్తబ్దత ఏర్పడింది. ఆ శూన్యతలో దేశదేశాల్లో తీవ్ర జాతీయవాదం ముసుగుతో కార్పొరేట్ ఆధిపత్యానికి కొమ్ము కాసే తిరోగామి ప్రభుత్వాలు పుట్టుకు వచ్చాయి. ఊకదంపుడు ఉపన్యాసాల సాంప్రదాయిక రాజకీయ యంత్రాంగాలు అలసి సొలసి మూలకు చేరాయి. ఇక్కడే.. ఈ శూన్యంలో నుంచే పుట్టిన బొద్దింకలు బిలబిలమంటూ బయటకు వస్తున్నాయి. తమకు ఎదురే లేదని విర్రవీగే నిరంకుశ ప్రభుత్వాలకు దడ పుట్టిస్తున్నాయి. చెమటలు పట్టిస్తున్నాయి. ఓ వైపు మనదేశం లో కేంద్రమంత్రిని గద్దె దించగలిగిన విద్యార్థి కిశోరాలు ఇప్పుడు వివాదాస్పద సీఈసీని ఇంటికి పంపేందుకు కదం తొక్కుతుండటం మనం చూస్తున్నాం. ఇదే తరహాలో తాజాగా ప్యారిస్‌లోనూ యువజనులు వీధుల్లోకి వచ్చి ఫ్రెంచ్ సర్కార్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారు. రాజధాని ప్యారిస్ మొదలుకుని అన్ని చిన్నాపెద్దా నగరాలు ప్రదర్శనలు, ఊరేగింపులతో దద్దరిల్లుతున్నాయి. ఫ్రాన్స్‌లో విద్యారంగ సంక్షోభం యు వత ఆగ్రహానికి ప్రధాన కారణం. పాఠశా లలు, విశ్వవిద్యాలయాల్లో తరగతి గదులు కిక్కిరిసిపోవడం, ఉపాధ్యాయులు, సిబ్బంది కొరత, పైకప్పులు కారడం, భవనాలు దెబ్బతినడం వంటి మౌలిక సమస్యలు విద్యార్థుల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తున్నాయి. ఇది భారత్‌లో సీజేపీ చేపట్టిన బడుల సంస్కరణ ఆందోళన ఈ సందర్భంగా మనకు సహజంగానే గుర్తుకురాక మానదు. అయితే ఫ్రాన్స్‌లో ఆందోళనలు కేవలం విద్యార్థి యువజనులకే పరిమితం కాలేదు. అటు పబ్లిక్‌రంగ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అగ్ని మాపక సిబ్బంది, సివిల్ సర్వెంట్లు కూడా వీధుల్లోకి వచ్చి జీతాలు, ధరల పెరుగుదలపై ఉద్యమిస్తున్నారు. ఇంకా పోలీసులకు స్వీయరక్షణ పేరుతో కర్కష అధికారాలు కట్టబెట్టేందుకు చట్టపరంగా జరిగిన ప్రయత్నం పెద్ద ఎత్తున వ్యతిరేకతకు దారితీసింది. విమర్శకులు దీనిని ‘లైసెన్స్ టు కిల్’గా అభివర్ణిస్తున్నారు. మరో యూరప్ దేశమైన స్పెయిన్‌లో గృహ సంక్షోభం చిలికిచిలికి గాలివానగా మారి మధ్యంతర ఎన్నికలకు దారితీయడం ప్రజోద్యమాల పరంపర దావానలంలా వ్యాపించడానికి మరో ఉదాహరణగా నిలుస్తున్నది. ఇండ్ల అద్దెలు తగ్గించేందుకు పెడ్రో సాంచెజ్ నేతృత్వంలోని సోషలిస్టు ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టం పార్లమెంటులో మితవాద పార్టీల సహాయ నిరాకరణ వల్ల వీగిపోవడంతో సంక్షోభం తీవ్రమైంది. ఓ వృద్ధురాలిని ఇంటి నుంచి ఖాళీ చేయించడంపై పెల్లుబికిన ప్రజాగ్రహం సార్వత్రిక సమ్మెకు పిలుపు నివ్వడం వరకు పోవడం గమనార్హం. అమెరికా నుంచి యూరప్ వరకు, ఆసియా నుంచి ఆఫ్రికా వరకు యువత వీధుల్లోకి రావడం అనేది ఒక ధోరణిగా ముందుకు వస్తుండటం కనిపిస్తున్నది. ఈ తరహా ప్రజా నిరసనలు సామాజిక అసమానతలు, నిరుద్యోగం వంటి సమస్యల సమిష్టి ఫలితంగా ఉద్భవించాయి. లోతుగా పరిశీలిస్తే, వీటివెనుక యువతకు వ్యవస్థలపై నమ్మకం క్షీణించడం ప్రధాన కారణంగా వ్యక్తమవుతున్నది. యువతలో ఈ ఆగ్రహానికి ముఖ్య కారణం భవిష్యత్తుపై అనిశ్చితి. వాతావరణ మార్పులు, యుద్ధాలు, ఆర్థిక అస్థిరత అన్నీ కలిసి ఒక నిరాశాజనక దృశ్యాన్ని ఆవిష్కరిస్తున్నాయి. తమ భవిష్యత్తు సురక్షితం కాదనే భావన యువతను తీవ్రంగా వేధిస్తున్నది. విద్య పూర్తయ్యాక ఉద్యోగ భద్రత లేకపోవడం, జీవన వ్యయం పెరుగడం, అవకాశాలు కొద్దిమందికే పరిమితమవడం వంటి అంశాలు యువతను ఆవేదనకు గురిచేస్తున్నాయి. సంప్రదాయ రాజకీయాలు ప్రజల సమస్యలకు సమాధానం ఇవ్వలేకపోతున్నాయనే భావన క్రమంగా బలపడుతున్నది. ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలు, అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు కాకపోవడం యువతలో అసహనాన్ని పెంచుతున్నది. ఫలితంగా, రాజకీయ పార్టీలు, నాయకులను పక్కన పెడుతూ, ప్రజలే నేరుగా వీధుల్లోకి వచ్చి తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇందులో యువత అగ్రగామిగా నిలువడం సహజంగానే జరుగుతున్నది. ఈ ఆందోళనలను ప్రజాస్వామ్యానికి ఒక హెచ్చరికగా చూడాలి. ప్రభుత్వాలు కేవలం నియంత్రణ చర్యలతో కాకుండా, మూల కారణాలను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలి. కొత్తతరం స్వరం మారుతున్నది. ఆ స్వరాన్ని వినడం, అర్థం చేసుకోవడం, సరైన మార్పులు తీసుకురావడం ప్రభుత్వాల బాధ్యత. లేకపోతే, కాక్రోచ్ ఫినామెనా మరింతగా విజృంభించి, సంప్రదాయ రాజకీయ వ్యవస్థల పతనానికి, తద్వారా అరాచకత్వానికి దారితీసే ప్రమాదమున్నదని గుర్తుంచుకోవాలి.

# ఆటల పండుగకు తెర

పక్షం రోజులపాటు ఆసియా ఖండాన్ని ఉర్రూతలూగించిన ఆటల పండుగకు తెరపడింది. మిరుమిట్లుగొలిపే బాణాసంచా వెలుగులతో, సంబరాలు అంబరాన్ని తాకేలా ముగింపోత్సవాన్ని జపాన్‌లోని నగోయ నగరం ఘనంగా నిర్వహించింది. జపాన్ సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శిస్తూ.. ఒకటే ఆసియా అన్న నినాదాన్ని చాటి చెప్పింది. ఈ క్రీడా మహోత్సవం ముగిశాక మన ప్రతిభాపాటవాలు ఎలా ఉన్నాయని సమీక్షించుకుంటే ఒకింత నిరాశ కలగక మానదు. మూడేళ్ల క్రితం చైనాలోని హాంగ్జౌలో జరిగిన ఆసియాడ్ విజయంతో పోల్చుకుంటే ఈ ప్రదర్శన పేలవమే. గత క్రీడల్లో 107 పతకాలతో సెంచరీ కొట్టిన మన క్రీడాకారులు.. ఈసారి అంతకంటే తక్కువగా 85 పతకాలతోనే సరిపెట్టుకోవడం క్రీడాభిమానులను బాధించింది. 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్యాలతో పతకాల పట్టికలో నాలుగో స్థానానికి పరిమితమయ్యాం. చైనా ఏకంగా 169 స్వర్ణాలు సహా 341 పతకాలతో అగ్రస్థానంతో తన ఆధిపత్యాన్ని చాటుకోగా.. ఆతిథ్యమిచ్చిన జపాన్ 83 స్వర్ణాలతో కలిపి 269 పతకాలతో రెండో స్థానాన్ని దక్కించుకుంది. దక్షిణ కొరియా 150 పతకాలతో నిలిచింది. గత కొన్నేళ్లుగా ఈ మూడు దేశాలే మొదటి మూడు స్థానాల్లో ఉంటూండడం గమనార్హం. ఈ మారు క్రీడల్లో మనం వంద మార్కును చేరలేకపోవడానికి ప్రధాన కారణం అథ్లెటిక్స్, షూటింగ్, బ్యాడ్మింటన్ క్రీడాంశాల్లో వైఫల్యం. గత క్రీడల్లో అథ్లెటిక్స్‌లో భారత్ ఆరు పసిడి పతకాలు సాధిస్తే, తాజా క్రీడల్లో కేవలం ఒకే స్వర్ణానికే పరిమితమయ్యాం. 30 మందితో జపాన్ వెళ్లిన మన షూటర్ల బృందం మూడు స్వర్ణాలు సహా పదిహేను పతకాలతోనే సరిపెట్టుకుంది. బ్యాడ్మింటన్‌లో భారీ అంచనాలున్న తెలుగు షట్లర్లు పీవీ సింధు, సాత్విక్ సాయిరాజ్‌తో పాటు లక్ష్యసేన్‌లాంటి స్టార్లు జపాన్‌లో తేలిపోయారు. బ్యాడ్మింటన్ బృందం ఈసారి టీమ్ విభాగంలో ఒక్క కాంస్యంతోనే స్వదేశానికి చేరుకుంది. నాలుగు దశాబ్దాలుగా కనీసం ఒక పతకమైనా అందుకుంటున్న టెన్నిస్ క్రీడాకారులు ఈసారి రిక్తహస్తాలతో వెనుదిరిగారు. ఆర్చరీలో మాత్రం మనోళ్లు అంచనాలను నిలబెట్టుకుంటూ తొమ్మిది పతకాలతో మెరిశారు. ప్రధానంగా తెలంగాణ అమ్మాయి చికిత, ఆంధ్రప్రదేశ్ ఆర్చర్లు జ్యోతి సురేఖ, ధీరజ్, గణేశ్ మణిరత్నం మెరుగైన ప్రదర్శన కనబరచారు. కబడ్డీ, హాకీ, క్రికెట్‌లలో అమ్మాయిలు, అబ్బాయిలు చాంపియన్లుగా నిలవడంతో భారత్ పతకాల ఖాతా విస్తరించింది. స్వర్ణాలు నెగ్గడంతో హాకీ జట్లకు 2028లో లాస్ ఏంజెల్స్ వేదికగా జరిగే ఒలింపిక్స్‌కు బెర్తులు ఖరారవడం హర్షించదగ్గ పరిణామం. ఇక పతకాలు సాధించిన మన అథ్లెట్లలో ఒక్కొక్కరిది భిన్నమైన నేపథ్యం. వీరిలో చాలామంది పేదరికం నుంచి వచ్చినవారే. అనేక కష్టాలు, కన్నీళ్లను దిగమింగుతూనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్న వీరి ప్రదర్శన గురించి ఎంత చెప్పినా తక్కువే.

మన క్రీడాకారుల సామర్థ్యం ప్రశంసించదగినదే. సందేహం లేదు.. కానీ మొత్తంగా మన స్థానం ఎక్కడని ప్రశ్నించుకోవాలి. ప్రతిసారీ చైనాతో పోల్చుకోకున్నా.. జపాన్, దక్షిణ కొరియా, ఉజ్బెకిస్థాన్, ఇరాన్, థాయ్‌లాండ్‌లాంటి దేశాలతో పోల్చి చూసుకుంటే ఒక రకంగా మనం చిన్నబోయినట్టే. క్రీడలకు అంతంత మాత్రమే ఆదరణ కలిగిన ఇరాన్ కూడా 19 స్వర్ణాలతో సత్తా చాటడం చూస్తే, మన ప్రదర్శన ఇంకా మెరుగవ్వాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. పదేళ్ల తర్వాత అత్యున్నత క్రీడా సంగ్రామం ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వాలని భారత్ పట్టుదలగా ఉంది. ఆలోపు దేశంలో క్రీడా సంస్కృతిని మరింత పెంపొందించి నెంబర్‌వన్ కావాలన్న కృత నిశ్చయంతో ఉన్నామన్న కేంద్రం.. అందుకు తగ్గ ప్రణాళికలను పకడ్బందీగా రూపొందించాలి. ప్రతిభావంతులను గుర్తించడమే కాదు.. వారిని అంతర్జాతీయ స్థాయికి తీర్చిదిద్దేలా కృషి చేయాలి. అత్యున్నత ప్రమాణాలతో కూడిన శిక్షణ ఇప్పించాలి. ఈసారి ఆసియాడ్ పోటీల సన్నాహకాల కోసం భారత క్రీడాకారులపై కేంద్ర ప్రభుత్వం రూ. 700 కోట్లకు పైగా వెచ్చించింది. కానీ ఇది సరిపోవడం లేదు. ఆసియాడ్‌లో కన్నా ఒలింపిక్స్‌లో పోటీ ఎక్కువగా ఉంటుంది. మరో రెండేళ్లలో లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ జరగబోతున్నాయి. ఇప్పుడు సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకుంటూనే, తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకొని ముందుకు సాగాలి. అప్పుడే విశ్వ క్రీడారంగాన మన కీర్తిపతాక సగర్వంగా నిలుస్తుంది.

మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం



# వినతుల స్వీకరణ...ప్రజా సమస్యల పరిష్కారానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి హామీ

**ఉప్పల్, అక్టోబర్ 6 ( మన మీ వార్త):**





ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డిని కలిసి వినతిపత్రాలు అందజేశారు. ప్రజలు వివరించిన సమస్యలను సావధానంగా విన్న పరమేశ్వర్ రెడ్డి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉప్పల్ గౌడ సంఘం ప్రతినిధులు శ్మశానవాటిక అభివృద్ధి పనులకు సంబంధించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుమారు రూ. 2 కోట్లతో శ్మశానవాటికను అభివృద్ధి చేయడంతో పాటు అవసరమైన ఇతర సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని పరమేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. చిలుకానగర్‌కు చెందిన సీనియర్ సిటిజన్ల సమస్యలపై బొమ్మగోని దాస్ గౌడ్‌తో పాటు పలువురు ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. సీనియర్ సిటిజన్లు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. చిలుకానగర్ డివిజన్‌లోని ఆనంద్‌నగర్‌లో సీసీ రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు. దీనిపై స్పందించిన పరమేశ్వర్ రెడ్డి మున్సిపల్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టేలా మార్గం సుగమం చేశారు.

హెచ్‌ఎంటీ నగర్‌లో నిర్వహించనున్న శ్రీనివాస కల్యాణ మహోత్సవానికి కమిటీ అధ్యక్షుడు ఏటుజెడ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రతినిధులు పరమేశ్వర్ రెడ్డిని ఆహ్వానించారు. స్వామివారి కల్యాణ మహోత్సవానికి తప్పకుండా హాజరవుతానని ఆయన తెలిపారు.

అలాగే శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి ఉప్పల్ శ్రీ మహంకాళి దేవాలయ ప్రతినిధులు, ఓల్డ్ రామంతాపూర్ ఆనంద్‌నగర్ యంగ్‌మెన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని అమ్మవారి మండపం ప్రతినిధులు పరమేశ్వర్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.

# రామంతాపూర్ హోమియోపతి ఆసుపత్రిలో రోగులకు దుప్పట్లు, పండ్ల పంపిణీ: ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్

**- జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్ ఆధ్వర్యంలో**

**రామంతాపూర్, అక్టోబర్ 6 ( మన మీ వార్త):**





ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవ, సమర్థవంతమైన పాలనా ప్రస్థానాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సేవా సంకల్ప్ అభియాన్" లో భాగంగా రామంతాపూర్ హోమియోపతి ఆసుపత్రిలో రోగులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. బీజేపీ మేడ్చల్--మల్కాజ్‌గిరి ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ఆయన స్వయంగా దుప్పట్లు, పండ్లు పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి వర్గానికి అండగా నిలిచి, అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడం భారతీయ సంస్కృతిలోని సేవా స్ఫూర్తికి ప్రతీక అని అన్నారు. ప్రజాసేవ కేవలం రాజకీయ కార్యక్రమాలకే పరిమితం కాకుండా, బాధితులు, నిరుపేదలకు అవసరమైన సమయంలో మానవతా దృక్పథంతో అండగా నిలవడమే నిజమైన సేవ అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవా ప్రస్థానాన్ని స్ఫూర్తిగా తీసుకుని "సేవా సంకల్ప్ అభియాన్" ద్వారా ప్రజలకు మరింత చేరువగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆరోగ్యం, పరిశుభ్రత, సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు, బీజేపీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామంతాపూర్ హోమియోపతి ఆసుపత్రిలో స్వచ్ఛభారత్ కార్యక్రమం







**- రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్త ఆధ్వర్యంలో**

**రామంతాపూర్, అక్టోబర్ 6 ( మన మీ వార్త):**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా, సమర్థవంతమైన పాలనా ప్రస్థానాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న "సేవా సంకల్ప్ అభియాన్" లో భాగంగా రామంతాపూర్ హోమియోపతి ఆసుపత్రిలో శ్రమదానం, పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. రామంతాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై స్వయంగా శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని అన్నారు. ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన పెంచడంతో పాటు ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యతను స్వీకరించాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛభారత్ అనేది కేవలం ఒక కార్యక్రమం కాదని, ప్రతి పౌరుడి బాధ్యతగా మారాలని ఆయన అన్నారు. ఆసుపత్రులు, పాఠశాలలు, కాలనీలు, ప్రజా ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు, యువత, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు.

ప్రధాని నరేంద్ర మోదీ సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో "సేవా సంకల్ప్ అభియాన్" ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజ సేవ, పరిశుభ్రత, పేదలకు అండగా నిలవడం వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవ చేయడమే బీజేపీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి, మేడ్చల్--మల్కాజ్‌గిరి ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్, బీజేపీ నాయకులు తిండేరు హనుమంతరావు, తాళ్ల బాలకృష్ణ గౌడ్, శాగా రవి, దర్శనాల సుధాకర్, పెంటమ్ శైలేందర్, పలుగుల అంజయ్య పటేల్, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎల్లా చారి, ఊర నగేష్ గుప్తా, బొడ్డుపల్లి ఆనంద్, తమ్మలి రవి, నాసు సతీష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, మహేశ్వర్ రెడ్డి, భరత్ నిరంజన్ గౌడ్, నరసింహ, పిసరి శంకర్, బాలరాజ్, సురేష్, సాయినాథ్, శివ, ప్రవీణ్, హేమంత్, విశాల్, అనిల్, ముఖేష్ తదితరులతో పాటు మహిళా నాయకురాళ్లు అంబటి భాగ్యలక్ష్మి, భోగాల అరుణ, సువర్ణ షిండే, వీణ, స్రవంతి కొండేరు, శీలం సుధా, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేతల నిరసన









**- నిరసనలో పాల్గొన్న హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ రెడ్డి**

**హబ్సిగూడ, అక్టోబర్ 6 ( మనం ఈ వార్త):**

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియలో చోటుచేసుకున్న అక్రమాలు, ఓట్ల తొలగింపు, అవకతవకలను నిరసిస్తూ ఏఐసీసీ, ఇండియా కూటమి ఇచ్చిన పిలుపు మేరకు, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్ వద్ద మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ, అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ గారికి వినతిపత్రాన్ని అందజేశారు.

డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి , ఇతర కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హబ్సీగూడకు చెందిన ఉప్పల్ ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతల బాబురావు, హబ్సీగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్, సుమన్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, యూత్ కాంగ్రెస్, ఓబీసీ సెల్, మైనారిటీ సెల్, ఎస్సీ సెల్, మహిళా కాంగ్రెస్, అఖిలపక్ష నాయకులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి కావాలని తిరుమల శ్రీవారిని కోరుకున్నా: మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్

**చిలుకా నగర్, సెప్టెంబర్ 6 ( మన మీ వార్త):**



చిలుకానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ దంపతులు మంగళవారం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.
ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ, తిరుమల శ్రీవారిని దర్శించుకునే మహాభాగ్యం లభించడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు.
ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలంటే కేసీఆర్ మళ్లీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని మనస్ఫూర్తిగా శ్రీవారిని కోరుకున్నట్లు బన్నాల గీతా ప్రవీణ్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన పారిశుద్ధ్య కార్మికుడికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శ

**నాచారం, అక్టోబర్ 6 ( మన మీ వార్త):**



నాచారం డివిజన్‌లో పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న నాగారం నరసింహ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. అక్టోబర్ 2వ తేదీ ఉదయం విధుల్లో భాగంగా హబ్సిగూడ వద్ద రహదారిని శుభ్రం చేస్తుండగా, అకస్మాత్తుగా వచ్చిన ఓ వాహనం ఆయనను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నరసింహ రెండు కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం అనంతరం నరసింహను సనత్‌నగర్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న నరసింహను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని, అందుతున్న వైద్య సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నరసింహ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఈఎస్ఐ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జయను కలిసి నరసింహకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, గంధం నాగేశ్వరరావు, నాగారం బాబు, ఎస్ఎఫ్ఏ ఏకస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సేవించిన ఐదుగురు యువకులను డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలింపు

**- ఎస్సై పోచంపల్లి సతీష్**

**చిట్యాల, అక్టోబర్ 6 మీ వార్త :**




చిట్యాల మండల పరిధిలో గంజాయి సేవిస్తూ పట్టుబడిన ఐదుగురు యువకులను కోర్టు ఆదేశాల మేరకు చికిత్స మరియు కౌన్సెలింగ్ నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలోని డీ-అడిక్షన్ వార్డుకు తరలించినట్లు చిట్యాల సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పోచంపల్లి సతీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గత శనివారం అనగా ఈనెల మూడో తారీకున జూకల్ శివారులోని కెనాల్ సమీపంలో ఖాళీ ప్రదేశంలో గంజాయి సేవిస్తుండగా చల్లగరిగ మరియు ముచినిపర్తి గ్రామాలకు చెందిన ఐదుగురు యువకులు మ్యాదరి ప్రశాంత్ (24) దూడపక ప్రకాష్ (21) బైస బన్నీ (23) కుంచం బన్నీ (22) పసరగొండ సంజయ్ రాజ్ (19) పోలీసులకు పట్టుబడ్డారు. వారిని భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించగా గంజాయి సేవించినట్లు టి హెచ్ సి పాజిటివ్ గా నిర్ధారణ అయింది. దీనిపై చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఎన్డీపీఎస్ చట్టం సెక్షన్ 27(బి) కింద కేసు నమోదు చేశారు.

అనంతరం నిందితులను భూపాలపల్లి న్యాయస్థానంలో న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా వారి భవిష్యత్తు మరియు మానసిక పరివర్తనను దృష్టిలో ఉంచుకుని గౌరవ న్యాయమూర్తి వారిని డీ-అడిక్షన్ కేంద్రానికి తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు పోలీసుల ఆధ్వర్యంలో వారిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలోని డి-అడిక్షన్ వార్డుకు తరలించి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించేలా చర్యలు తీసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ?ఈ సందర్భంగా ఎస్సై పోచంపల్లి సతీష్ మాట్లాడుతూ యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. మండల పరిధిలో ఎవరైనా గంజాయి సరఫరా చేసినా విక్రయించినా లేదా సేవించినా వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎం. స్నేహలక్ష్మి

హైదరాబాద్, అక్టోబర్ 6 ( మన మీ వార్త ):



అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబర్‌పేట్ మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా జీబీహెచ్ఎస్ హిమాయత్‌నగర్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్)గా పనిచేస్తున్న ఎం. స్నేహలక్ష్మి ఎంపికై పురస్కారం అందుకున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, బోధనలో వినూత్న పద్ధతులను అవలంబిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నందుకు ఆమెను మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు.

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అంబర్‌పేట్ శాసనసభ్యుడు కాలేరు వెంకటేష్, హిమాయత్‌నగర్ జోన్ జిల్లా విద్యాశాఖ అధికారి, అంబర్‌పేట్ మండల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ తదితరుల సమక్షంలో ఎం. స్నేహలక్ష్మికి ఉత్తమ ఉపాధ్యాయురాలి పురస్కారం అందజేశారు.

ఈ సందర్భంగా పలువురు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు ఎం. స్నేహలక్ష్మిని అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు.

## జ్ఞానేష్ కుమార్ ను వెంటనే తొలగించాలి.

- అఖిలపక్షం ఆధ్వర్యంలో హైదరాబాదు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

హైదరాబాద్, అక్టోబర్ 6 ( మన మీ వార్త):








కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి మ్యారేజ్ కుమార్ ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో మెరుపు ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, తెలంగాణ జన సమితి, సిపిఐఎంఎల్ న్యూడ్ డెమోక్రసీ, మాస్ లైన్ తదితర పార్టీల ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు లకిడి కపుల్ లోని కలెక్టర్ కార్యాలయం వచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి సభ్యుడు కోదండరాం హాజరై మాట్లాడుతూ ఎన్నికల అధికారి నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిపోయి అధికార పక్షానికి తొత్తులుగా మారారని ఆరోపించారు. ఎస్ ఐ ఆర్ పేరుతో ఓట్లను తొలగిస్తూ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య, జన సమితి నాయకులు బైరి రమేష్, సలీం పాషా,అరుణ్ కుమార్ బట్టల రామచందర్, జశ్వంత్ కుమార్, రమేష్ ముదిరాజ్,హనుమంత రెడ్డి, జి మధు,సర్దార్ వినోద్ కుమార్,, జైపాల్ రెడ్డి, లక్ష్మణ్, సయ్యద్ ఇస్మాయిల్, సయ్యద్ అబ్రా,రసూల్ సదానంద్, నరేందర్,శంకర్,రవీందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మద్దతు లేకనే బీజేపీ పార్టీ ఓటు చోరీకి పాల్పడుతోంది...వొడితల ప్రణవ్..

- ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం..
- కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన నాయకులు.

మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి అక్టోబర్ 06 :






ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ప్రతి పౌరుడి హక్కు అని అలాంటి హక్కులను బీజేపీ పార్టీ,ప్రభుత్వం కాలరాస్తుందని దానికి




వ్యతిరేకంగా ఓటు చోరీ అంశంపై ఏఐసిసి పిలుపు మేరకు ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ,నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఓటు చోరీ పై సీఈసీ జ్ఞానేష్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు,బీజేపీ పార్టీలకు అనుకూలంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని,ప్రజల మద్దతు లేకనే ఇలాంటి పనులకు బీజేపీ ప్రభుత్వం ఒడిగడుతుందని అన్నారు.తక్షణమే సీఈసీ జ్ఞానేష్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి శాసన సభ్యుడు,జిల్లా అధ్యక్షుడు మేడిపల్లి సత్యం,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు మల్లేష్,మాజీ సుడా ఛైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,నగర అధ్యక్షుడు అంజన్ కుమార్,హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,ఇండియా కూటమి నాయకులు,వామ పక్ష సీపీఐ,సిపిఎం భాగస్వామ్యాలు,మహిళ నాయకురాళ్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రతి కార్యకర్త బాధ్యత

- గెలుపే లక్ష్యంగా సమష్టిగా ముందుకు సాగాలి
- ఉప్పల్ అసెంబ్లీ ఓటర్ నమోదు కన్వీనర్ గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో

మల్లాపూర్, అక్టోబర్ 6 ( మన మీ వార్త):

రాబోయే మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బీజేపీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఉప్పల్ నియోజకవర్గ స్థాయి ఓటర్ నమోదు సన్నాహక సమావేశం మల్లాపూర్‌లోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఉప్పల్ అసెంబ్లీ ఓటర్ నమోదు కన్వీనర్ గొనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి డివిజన్ నుంచి ఒక కన్వీనర్, ఇద్దరు సహ కన్వీనర్లను ఆహ్వానించారు. ముఖ్య అతిథిగా మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గిరివర్ధన్ రెడ్డి, ముఖ్య వక్తలుగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కాటిపల్లి జనార్దన్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలు, గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియపై కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్‌ను ఓటరుగా నమోదు చేయించేందుకు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ మహేందర్, సహ కన్వీనర్ శ్రీవాణి కూడా సమావేశంలో పాల్గొని ఓటర్ నమోదు ప్రక్రియపై వివరించారు. కార్యక్రమం కన్వీనర్ గొనె శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించగా, సహ కన్వీనర్లు మల్క ప్రకాష్, గీతారాణి, రజినీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శైలేష్ రెడ్డి, మార్నినేని ఫణీంధర్, దప్పు దత్తసాయి, పోటీ చేసిన కార్పొరేటర్ అభ్యర్థులు అనిత పద్మారెడ్డి, కాసుల సురేందర్ గౌడ్, వినోద్‌తో పాటు బీజేపీ సీనియర్ నాయకులు గొనె అంజయ్య, ఎనుముల మహేష్, గడ్డం సాయి కిరణ్, బెకిరి రవీందర్ రెడ్డి, విద్యాసాగర్, నాగమణి, చిత్తారి ముదిరాజ్, వెంకటేష్, విజయ్, ముత్యం రెడ్డి, కేశవరం యాదగిరి చారి, సందీప్ యాదవ్, పాదం వెంకటేష్, కొండల్ రావు, ఉదయ్ కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# తాగునీరు, మురుగునీటి పైప్‌లైన్ పనులకు కొలతలు....

యాప్రాల్ అక్టోబర్ 6 (వార్త ప్రతినిధి) :

యాప్రాల్ డివిజన్--189, కౌకూర్ పరిధిలోని సామల లక్ష్మీ నగర్ కాలనీ, శ్రీ రామ్ నగర్ కాలనీ, రెడ్డి బస్తీ మరియు మల్లికార్జున నగర్ కాలనీలలో తాగునీటి మరియు మురుగునీటి పైప్‌లైన్ పనులకు సంబంధించి కొలతలు తీసుకోవడం జరిగింది.

తెలంగాణ మాస్ డైనమిక్ లీడర్ శ్రీ మైనంపల్లి హనుమంత్ రావు నాయకత్వంలో, కౌకూర్ ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి జరుగుతోంది. ప్రజలకు అవసరమైన తాగునీటి సౌకర్యం, మురుగునీటి సమస్యల పరిష్కారం కోసం అధికారులతో సమన్వయం చేస్తూ పనులను ముందుకు తీసుకెళ్లడం జరుగుతోంది.

ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు సామాజిక కార్యకర్త



తుడిమెళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ, కౌకూర్ పరిధిలోని ప్రతి కాలనీకి అవసరమైన మౌలిక వసతులు అందించేందుకు మైనంపల్లి హనుమంత్ రావు సహకారంతో నిరంతరం ఫాలోఅప్ చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

ఈ కొలతల కార్యక్రమంలో HMWS&SB యాప్రాల్ సెక్షన్ సూపర్‌వైజర్లు శ్రీకాంత్ మరియు నవీన్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో శివరాజ్, ప్రవీణ్ రెడ్డి, ధర్మారావు, కిష్టయ్య, గోమారం అంజిరెడ్డి, కౌశల్ యాదవ్, అమరేందర్ యాదవ్, మహిపాల్ రెడ్డి, ప్రకాష్, శ్రీనివాస్, ఆంజనేయులు, డి.పీ. సింగ్, సాయి, యాదగిరి, కవితాదేవి, శారద తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల కాలనీలో బాధితురాలికి నిత్యావసర సరుకుల పంపిణ:

జవహర్ నగర్, అక్టోబర్ 6 (వార్త ప్రతినిధి) :

జవహర్ నగర్ చంద్రపురి డివిజన్ పరిధిలోని వికలాంగుల కాలనీకి చెందిన సుమలత కుటుంబానికి మంగళవారం నిత్యావసర సరుకులు మరియు బియ్యం పంపిణీ చేశారు.

సుమలత భర్త రాజు (దివ్యాంగుడు) అనారోగ్యంతో గతేడాది మృతి చెందారు. ఇద్దరు పిల్లలతో కలిసి నివాసముంటున్న సుమలతకి గత రెండు నెలలుగా ఇల్లు గడవడం తీవ్ర ఇబ్బందికరంగా మారి, కుటుంబ పరిస్థితి దయనీయంగా తయారైంది. ఈ విషయాన్ని వికలాంగుల రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మెరుగు శివకృష్ణ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన తక్షణమే స్పందించారు. జవహర్ నగర్ మణికంఠ పూసల సంఘం అధ్యక్షులు మధ్యబోయిన రాజును సంప్రదించగా, వారు ముందుకు వచ్చి ఆ కుటుంబానికి వారానికి సరిపడా నిత్యావసర సరుకులు, బియ్యం బస్తాను అందజేశారు.



మంగళవారం వికలాంగుల కాలనీలో బాధితురాలి ఇంటి వద్దకు వెళ్లి ఈ సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెరుగు శివకృష్ణ మాట్లాడుతూ... సమాచారం తెలియగానే స్పందించి, సుమలత కుటుంబానికి అండగా నిలిచిన మణికంఠ పూసల సంఘం అధ్యక్షులు మధ్యబోయిన రాజుకి, వారి కుటుంబానికి వికలాంగులందరి తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పత్రికా విలేకరులు, బలగం టీవీ చింతల విజయ్ కుమార్, స్టార్ న్యూస్ రఘు, వికలాంగుల నాయకుడు నాగరాజు, మహిళా నాయకురాలు సుగుణక్క తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు చెందిన డా. శ్రీవాణి వ్యాసభట్ట చౌదరికి భారత్ నిర్మాణ్ యోగదాన్ అవార్డు

హైదరాబాద్, సెప్టెంబర్ 2026 ( మన మీ వార్త):

సమాజ సేవా రంగంలో అంకితభావంతో, నిస్వార్థంగా అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా తెలంగాణకు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త, తెలంగాణ హ్యూమన్ రైట్స్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డా. శ్రీవాణి వ్యాసభట్ట చౌదరికి ప్రతిష్టాత్మక భారత్ నిర్మాణ్ యోగదాన్ అవార్డు--2026 లభించింది. అవార్డు ప్రదానోత్సవం సెప్టెంబర్ 26న గోవాలోని పణజిలో ఉన్న మాక్వినెజ్ ప్యాలెస్ సభా మందిరంలో ఘనంగా నిర్వహించారు. భారత ప్రభుత్వ కేంద్ర విద్యుత్, నూతన మరియు పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి అడ్వకేట్ శ్రీపాద్ యెస్సో నాయక్ ముఖ్య అతిథిగా హాజరై డా. శ్రీవాణి వ్యాసభట్ట చౌదరికి అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో సియోలిమ్ నియోజకవర్గ శాసనసభ్యురాలు, ఎంటర్‌టైన్‌మెంట్ సొసైటీ ఆఫ్ గోవా ఉపాధ్యక్షురాలు డెలిలా మైఖేల్ లోబో, గోవా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ అవార్డు ప్రదాన కార్యక్రమాన్ని మహారాష్ట్రకు చెందిన అప్లా వైభవ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వైభవ్ విర్కర్, గోవాకు చెందిన సామాజిక కార్యకర్త ఐశ్వర్య సాల్గావ్కర్, ఆర్డీ ఈవెంట్స్ వ్యవస్థాపకురాలు దీపా కేర్కర్ సంయుక్తంగా నిర్వహించారు.







సామాజిక కార్యకర్తగా, తెలంగాణ హ్యూమన్ రైట్స్ వ్యవస్థాపక అధ్యక్షురాలిగా డా. శ్రీవాణి వ్యాసభట్ట చౌదరి అందిస్తున్న సేవలను గుర్తించి ఈ ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.


printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## నాణ్యత ప్రమాణాలతో పనులను పూర్తి చేయాలి

- ఎంపిడివో అద్వైత

ఖానాపురం అక్టోబర్ 6(మల్లేష్ ,వార్త ప్రతినిధి ) :





అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా నాణ్యత ప్రమాణాలతో పనులను పూర్తి చేయాలని ఎంపిడివో అద్వైత అన్నారు. ఖానాపురం మండలంలోని బుధరావుపేట ప్రాథమిక పాఠశాలను అధికారులు సందర్శించారు.అక్కడ జరుగుతున్న అంగన్‌వాడీ భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న భవనం వద్ద భద్రతా పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శి బాలును ఎంపిడివో ఆదేశించారు.అనంతరం రాగంపేట, రంగాపురం గ్రామపంచాయతీలను సందర్శించిన అధికారులు వీవో భవనాల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసేలా సంబంధిత సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే వీవో భవనాలు, అంగన్‌వాడీ భవనాలు,గ్రామపంచాయతీ మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పీర్ ఏఈ ఉదయ్‌తో అధికారులు చర్చించారు.ఈకార్యక్రమంలో పీఆర్ ఏఈ ఉదయ్, పంచాయతీ కార్యదర్శి బాలు, రాగంపేట సర్పంచ్ రాజు, పంచాయతీ కార్యదర్శి అబేదా తదితరులు పాల్గొన్నారు.

## చెన్నాపురంలో ఘనంగా వడ్డెర ఓబన్న వర్ధంతి వేడుకలు

జవహర్ నగర్, అక్టోబర్ 6 (వార్తా ప్రతినిధి) :



జవహర్ నగర్ డివిజన్ పరిధిలోని చెన్నాపురంలో స్వాతంత్ర్య సమరయోధుడు, మహానీయుడు వడ్డెర ఓబన్న వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మాజీ మేయర్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, చంద్రపురి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బల్లి శ్రీనివాస్ పాల్గొని ఓబన్న సేవలను స్మరించుకున్నారు.

ఈ వేడుకల్లో వడ్డెర వెంకటేష్, డిఎస్ ఎస్ వెంకటేష్, గజ్వేల్ శంకర్, వీర్ల బుజంగం, విజయరాయ్, మల్లేశం, రాము, రాజు యాదవ్, బిట్టులతో పాటు వడ్డెర కుల సంఘ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనగామ మిషన్ శక్తి కింద సఖి వన్‌స్టాప్ సెంటర్‌లో 13 పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మన మీ వార్త అక్టోబర్ 06 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :



మిషన్ శక్తి పథకం కింద జనగామలోని సఖి వన్‌స్టాప్ సెంటర్‌లో 13 పోస్టులను అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

భర్తీ చేయనున్న పోస్టుల్లో సెంటర్ అడ్మినిస్ట్రేటర్ -- 1, సైకో సోషల్ కౌన్సిలర్ -- 1, కేస్ వర్కర్ -- 2, పారా లీగల్ పర్సనల్/లాయర్ -- 1, పారా మెడికల్ పర్సనల్ -- 1, కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన ఆఫీస్ అసిస్టెంట్ -- 1, మల్టీ పర్పస్ స్టాఫ్/కుక్ -- 3, సెక్యూరిటీ గార్డ్/నైట్ గార్డ్ -- 3 పోస్టులు ఉన్నాయన్నారు.

అభ్యర్థుల వయసు 01.10.2026 నాటికి 21 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలన్నారు. ఎంపిక ప్రక్రియలో నెగెటివ్ మార్కింగ్‌తో కూడిన రాత పరీక్ష నిర్వహించనున్నారు. రాత పరీక్ష 11.10.2026 ఆదివారం ఉదయం 10.00 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే రోజు మౌఖిక పరీక్ష నిర్వహించి ఫలితాలను ప్రకటించనున్నారు.
అభ్యర్థులు రాత పరీక్షకు హాజరయ్యే సమయంలో తమ అసలు ధ్రువపత్రాలను వెంట తీసుకురావాలని సూచించారు.

నిర్దేశిత దరఖాస్తు ఫారంలో దరఖాస్తులను 06.10.2026 నుంచి 10.10.2026 మధ్యాహ్నం 1.00 గంటల వరకు జనగామ ఐడీఓసీలోని కలెక్టరేట్ ఇన్‌వార్డ్ సెక్షన్‌లో స్వీకరించనున్నారు. దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థులకు కౌంటర్‌లోనే హాల్‌టికెట్లు జారీ చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సఖి వన్‌స్టాప్ సెంటర్‌లో పనిచేస్తున్న వారు కూడా ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు.

పోస్టుల వారీగా విద్యార్హతలు, అనుభవం, రిజర్వేషన్, సిలబస్, దరఖాస్తు నమూనా, ఇతర నిబంధనలు, తదితర వివరాలు జనగామ జిల్లా అధికారిక వెబ్‌సైట్ https://jangaon.telangana.gov.in, కలెక్టరేట్ నోటీసు బోర్డులో అందుబాటులో ఉన్న వివరణాత్మక నోటిఫికేషన్‌లో పరిశీలించవచ్చని స్పష్టం చేశారు.

## మైనర్ బాలికను మాయమాటలతో మోసం.. నిందితుడికి రెండేళ్ల జైలు

- పోక్సో కేసులో జీడిమెట్ల పోలీసుల దర్యాప్తు.. కోర్టు తీర్పు

మీ వార్త / కుత్బుల్లాపూర్ :




మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానంటూ నమ్మించి మోసం చేసిన కేసులో నిందితుడికి పోక్సో కోర్టు రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధించింది. పోలీసుల వివరాల ప్రకారం.. జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో 2018లో ఈ ఘటన జరిగింది. మైనర్ బాలికను వివాహం చేసుకుంటానని నమ్మించిన నిందితుడు ఆమెతో శారీరక సంబంధం ఏర్పరచుకున్నాడని, అనంతరం పెళ్లికి నిరాకరించాడని బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో జీడిమెట్ల పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం నిందితుడిపై కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణలో నిందితుడిపై నేరం రుజువు కావడంతో పోక్సో కోర్టు రెండేళ్ల జైలు శిక్ష, రూ.1,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.

# డెంగ్యూ మృతురాలి కుటుంబానికి 'మేఘన్న అభయహస్తం' ఆర్థిక చేయూత

- కష్టకాలంలో మేమున్నామంటూ భరోసా...డెంగ్యూ బాధిత కుటుంబాన్ని పరామర్శ
- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి స్థాపించిన మేఘన్న అభయహస్తం ద్వారా బాధిత కుటుంబానికి సాయం, నివాళులర్పించారు
- కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు కదిరే రాములు సహకారంతో ఆర్థిక చేయూత
- మృతురాలి కుటుంబానికి అండగా నిలిచిన...8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నానవత్ వెంకటేష్ నాయక్,పార్టీ నాయకులు

వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6 మీ వార్త :



వనపర్తి పట్టణంలోని 8వ వార్డు బుడగ జంగాల కాలనీలో డెంగ్యూ వ్యాధితో మృతి చెందిన మహిళ కుటుంబానికి మేఘన్న అభయహస్తం ద్వారా ఆర్థిక సహాయం అందించారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచి, ఆర్థిక చేయూత అందించడం ద్వారా మానవతా దృక్పథాన్ని చాటారు.కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు కదిరే రాములు సహకారంతో, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి స్థాపించిన మేఘన్న అభయహస్తం ద్వారా అందించిన ఆర్థిక సహాయాన్ని 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నానవత్ వెంకటేష్ నాయక్ మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.

**బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండ...**

డెంగ్యూ వ్యాధితో కుటుంబ సభ్యురాలిని కోల్పోయిన కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు, వారి పరిస్థితిని తెలుసుకుని ఆర్థిక సహాయం అందించారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడమే లక్ష్యంగా మేఘన్న అభయహస్తం ద్వారా ఈ సహాయం అందించినట్లు నాయకులు తెలిపారు.ప్రజల సమస్యలను తెలుసుకుని, ఆపదలో ఉన్న పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు తమ వంతు సహకారం అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.మృతురాలి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా 'మేఘన్న అభయహస్తం --- మానవతా దృక్పథంతో ఆర్థిక చేయూత అంటూ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కటిక నరేష్, జీ. వినయ్ కుమార్, మసికొండ సురేష్ కుమార్తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# బతుకమ్మ, విజయదశమి వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

మన మీ వార్త అక్టోబర్ 06 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :







**వరంగల్, అక్టోబర్ 6:** బతుకమ్మ నవరాత్రులు, విజయదశమి ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా, వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మాజీ మంత్రి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ అధికారులను ఆదేశించారు.

మంగళవారం ఉత్సవాల ఏర్పాట్లపై ఉర్సు రంగలీల మైదానంలో పోలీస్ కమిషనర్ శ్వేత, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, +బల్దియా కమిషనర్ టి.వెంకన్న, ఉత్సవ కమిటీ సభ్యులు సంజయ్ తదితరులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి తూర్పు నియోజక వర్గ ఎమ్మెల్యే కొండా సురేఖ గారు మాట్లాడుతూ బతుకమ్మ నవరాత్రుల సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, వైద్య సేవలు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని వారు సూచించారు.

తొమ్మిది రోజుల పాటు మొబైల్ టాయిలెట్లు అందుబాటులో ఉంచాలని, ప్రతిరోజూ కార్యక్రమాలు ముగిసిన వెంటనే వ్యర్థాలను తొలగించి ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రధాన రహదారులను ముందుగానే పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని ఆర్అండ్‌బీ అధికారులకు సూచించారు.

**5-6 వేల మందికి ఏర్పాట్లు**

విజయదశమి సందర్భంగా రాంలీలా మైదానంలో నిర్వహించే రావణ వధ కార్యక్రమానికి సుమారు 5 వేల నుంచి 6 వేల మంది హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. గత రెండేళ్ల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని భద్రత, ట్రాఫిక్, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, వైద్యం, అగ్నిమాపక ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అధికారులను కోరారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్వేతా మాట్లాడుతూ గతం లో నిర్వహించిన బతుకమ్మ ,దసరా ఉత్సవాల ఏర్పాట్లలో ట్రాఫిక్ డైవర్షన్ , ట్రాఫిక్ జామ్ నియాత్రణ ఏర్పాట్లలో పోలీసు యంత్రాంగం ఉత్సవ కమిటీ సహకరిస్తుందని అన్నారు.

**క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ**

కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ట్రాఫిక్, పోలీస్, అగ్నిమాపక, విద్యుత్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సౌండ్ నియంత్రణ నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఆదేశించారు. దసరా రోజున ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడంతో పాటు టూరిజం, డీఆర్‌డీవో ఆధ్వర్యంలో స్టాళ్లు ఏర్పాటు తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాట్లు చేయాలని సూచించారు.

**చిన్నారుల భద్రతకు ప్రత్యేక చర్యలు**

ఉత్సవాలకు వచ్చే చిన్నారులు తప్పిపోకుండా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పిల్లల చేతికి తల్లిదండ్రుల మొబైల్ నంబర్‌తో కూడిన ట్యాగ్‌ను ఫ్రెండ్షిప్ బ్యాండ్ తరహాలో ఏర్పాటు చేస్తే, తప్పిపోయిన సందర్భంలో వారిని తల్లిదండ్రులకు సులభంగా అప్పగించేందుకు వీలుంటుందని తెలిపారు.

ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సంజయ్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని బతుకమ్మ, దసరా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సహకరించాలని కోరారు.

ఈ కార్యమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, సెంట్రల్ జోన్ డీసీపీ కవిత, గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాశ్, డియార్వో విజయలక్ష్మి, ఆర్డీవో సుమ సంబంధిత శాఖఅదికారులు మరియు,ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు గోపాల్ నవీన్ రాజు కమిటీ అధ్యక్షుడు నాగపూరి సంజయ్ బాబు, జనరల్ సెక్రెటరీ మెడిది మధుసూదన్, ప్రధాన కార్యదర్శి మధుసూదన్, కోశాధికారి మంద వెంకన్న గౌడ్, సంయుక్త కోశాధికారి వెలిది శివమూర్తి, ఉత్సవ కన్వీనర్ వొడ్నాల నరేందర్, ట్రస్ట్ చైర్మన్ వంగరి కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# హన్మకొండ కేయూ కే-హబ్ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

మన మీ వార్త అక్టోబర్ 06 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :





కాకతీయవిశ్వవిద్యాలయంలోని కే-హబ్‌లో TGEWIDC ఆధ్వర్యంలో, =RUSA 2.0 నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మంగళవారం పరిశీలించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ పనుల పురోగతిని సమీక్షించి, వాటిని వేగవంతంగా పూర్తి చేసేందుకు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం కు పలు సూచనలు చేసారు
కేయూ కే-హబ్ ద్వారా ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రిజిస్ట్రార్ తెలిపారు.
కాకతీయ విశ్వవిద్యాలయం కే-హబ్ మరియు T-Hub, హైదరాబాద్ మధ్య కుదిరిన అవగాహనా ఒప్పందంలో భాగంగా విద్యార్థులు, యువ ఔత్సాహికులకు మెంటరింగ్ అందిస్తున్నామని పేర్కొన్నారు.
అంకుర సంస్థల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తూ ఉత్తర తెలంగాణలో ఒక ప్రముఖ ఇన్నోవేషన్, స్టార్టప్ కేంద్రంగా కే-హబ్‌ను అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఆయన తెలిపారు.
త్వరలో దేశంలోనే అతి పెద్ద హ్యాకథాన్ కు కాకతీయ యూనివర్సిటీ వేదికగా నిలవనుందని రిజిస్ట్రార్ వెల్లడించారు.
ఈ పరిశీలన లో RUSA నోడల్ అధికారి ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి, కే-హబ్ డైరెక్టర్ ఆచార్య టి. సవితా జ్యోత్స్న, అభివృద్ధి అధికారి ఆచార్య వై. వెంకయ్య తదితర అధికారులు ఉన్నారు.

# తాళ్లచెరువులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

- రెండు, మూడు రోజుల క్రితమే మృతి చెంది ఉండొచ్చని అనుమానం ,ఆచూకీ కోసం పోలీసుల ప్రయత్నం

వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6 మీ వార్త :



**వనపర్తి టౌన్ న్యూస్ :** తాళ్లచెరువులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. మంగళవారం ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో సుమారు 30 నుంచి 35 సంవత్సరాల వయసున్న వ్యక్తి మృతదేహాన్ని గుర్తించినట్లు సమాచారం.మృతదేహాన్ని పరిశీలించిన అధికారులు, సదరు వ్యక్తి రెండు నుంచి మూడు రోజుల క్రితం మృతి చెంది ఉండవచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. మృతుడి వివరాలు, మరణానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.మృతుడు సన్నని గీతలు ఉన్న బూడిద రంగు అంగి, బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు.ఆచూకీ తెలిసిన వారు సమాచారం ఇవ్వాలి.
మృతుడి గుర్తింపు కోసం పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. ఈ వ్యక్తిని గుర్తించిన వారు లేదా ఆయన ఆచూకీ గురించి సమాచారం తెలిసిన వారు వెంటనే కింది ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలని కోరుతున్నారు.
8712670612,8712544062
మృతదేహానికి సంబంధించిన వివరాలు తెలిసిన వారు ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరుతున్నారు.

# -బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్
# రోడ్డుపై అలుకు నీళ్లు జల్లి బిజెపి వినూత్న నిరసన!

మన మీ వార్త అక్టోబర్ 06 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

-శివనగర్ పై ఇంత నిర్లక్ష్యమా.!
-ఎమ్మెల్యే లు.. మంత్రులకు మా గోస పట్టదా.
-శివనగర్ అంటే ఎందుకు ఇంత వివక్ష..
-మీకు ఓట్లు.. మాకు పాట్లా..
-మేము ముంపులోనే ఉండాలా..
ఖబడ్దార్ పాలకులరా..
ఆరేళ్ళయినా మా బాధ చూడరా..
-డ్రైనేజ్ పనులు పూర్తి చేయకుంటే మున్సిపాలిటీ కార్యాలయం, ఎమ్మెల్యే ఇల్లు ముట్టడి..





మాపై ఇంత నిర్లక్ష్యమా.. ఆరేళ్లు అయినా మా గోస పట్టదా.. ఇంకెన్నాళ్లు సహించాలి.. అసలు వరంగల్ లో ప్రభుత్వ పాలన ఉందా అంటూ బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శివనగర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనుల్లో ప్రభుత్వాల నిర్లక్ష్యం, అధికారుల జాప్యానికి నిరసనగా మంగళవారం శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో శివనగర్‌లో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు.

-డ్రైనేజ్ గుంతలతో అధ్వాన్నంగా మారిన రోడ్డుపై అలుకు నీళ్లు జల్లుతూ, ప్రభుత్వాల మొద్దు నిద్రను నిరసిస్తూ బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఆందోళనలో పాల్గొన్న గంట రవికుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే లు.. మంత్రులకు మా గోస పట్టదా.. శివనగర్ అంటే ఎందుకు ఇంత వివక్ష.. మీకు ఓట్లు.. మాకు పాట్లా.. మేము ముంపులోనే ఉండాలా.. వానొస్తే నీటిలో మునగాలా.. ఖబడ్దార్ పాలకులరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

-గత ఎమ్మెల్యే.. ప్రస్తుత ఎమ్మెల్యే ఇద్దరు.. ఇద్దరే అంటూ ధ్వజమెత్తారు. వారికి ఓట్లు తప్ప మన గోస పట్టదని మండి పడ్డారు. మన సమస్యలపై మనమే యుద్ధం చేయాలని.. ప్రజల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో పోరాటం ముమ్మరం చేస్తుందని... గంట రవికుమార్ స్పష్టం చేశారు.

-శివనగర్ డ్రైనేజ్ పనుల ఆలస్యం స్థానిక ప్రజలకు శాపంగా మారిందని మండిపడ్డారు. దాదాపు రూ. 75 కోట్ల రూపాయల భారీ నిధులు వెచ్చించినప్పటికీ, పనులు నాలుగేళ్లుగా నత్తనడకన సాగడం వెనుక పాలకుల, అధికారుల చేతకానితనమే కారణమని ధ్వజమెత్తారు.

-నాలుగు నెలల క్రిందట మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి అధికారులతో కలిసి ఇదే రోడ్డుపై స్వయంగా సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారనీ, పది రోజుల్లోనే పనులన్నీ పూర్తి చేసి, ఈ రోడ్డును ప్రజల వాడకానికి ప్రారంభిస్తామని చెప్పి ఏళ్ళు గడుస్తున్నా పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. అయినా వారి పార్టీలో.. వారి పదవులకే దిక్కు లేదని.. ఇక మన సమస్యలల్ని ఎక్కడ పట్టించుకుంటారని ఎద్దేవా చేశారు. మాట తప్పడం కొండా దంపతులకు తెలియదని గొప్పలు చెప్పు వారు.. శివనగర్ డ్రెయినేజీ పనుల జాప్యం పై ఇచ్చిన హామీ పై ఇంకెప్పుడు స్పందిస్తారనీ మండి పడ్డారు.

పనుల్లో సర్కారు కక్షపూరిత వైఖరితో శివనగర్ ప్రజలకు శాపంగా మారిందని గంట ఆరోపించారు. కంపు అనుభవించాల్సి వస్తోందని, నిత్యం డ్రైనేజ్ గుంతలతో ప్రమాదాలు జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యేకు పట్టడం లేదని విమర్శించారు. పదవులు మీవి... కష్టాలు మావా? శివనగర్ డ్రైనేజ్ పనులపై ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి అని రవి కుమార్ డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం హామీలకే పరిమితమయ్యాయని, క్షేత్రస్థాయిలో అభివృద్ధి శూన్యమని మండిపడ్డారు.

ఈ నిరసన కార్యక్రమంలో శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ గారు మాట్లాడుతూ, గుంతల రోడ్ల కారణంగా ప్రజల ప్రాణాలకు విలువే లేకుండా పోయిందని, ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని హెచ్చరించారు. శివనగర్ అండర్ డ్రైనేజ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రజల కష్టాలకు మోక్షం కలిగించకపోతే, బిజెపి ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు వైట్ల గణేష్, సూర శ్రీనివాస్, మరియు బిజెపి జిల్లా నాయకులు ఆడెపు వెంకటేష్, బైరి శ్యాంసుందర్, మార్తా ఉషారాణి, తాళ్లపల్లి శ్రీనివాస్, బండి సుజాత, శెట్టి స్రవంతి, పిట్టల వెంకన్న, జన్ను ప్రభాకర్, నవీన్, దేవక్క, డివిజన్ కన్వీనర్లు సతీష్, బొడకుంట్ల శివశంకర్, తోట సాగరిక, శెట్టి రమేష్, సూరజ్, బిజెపి జిల్లా పదాధికారులు బన్న ప్రభాకర్, గడల కుమార్, బైరి నాగరాజు, అంకాల జనార్ధన్, వివిధ జిల్లా మోర్చా అధ్యక్షులు మాదాసు రాజు, కూచన క్రాంతి కుమార్ , కర్నె రవీందర్, షేర్ల అనిల్, మోహనాచారి, వీరస్వామి, సాయి, చంద్రమోహన్, సతీష్ కట్టర్, కందుకూరి శ్రీనివాస్, జెట్లింగ్ శివప్రసాద్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# SI ,పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత రెసిడెన్షియల్
# కోచింగ్ జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి కె. శ్రీనివాస్ రావు

మన మీ వార్త అక్టోబర్ 06 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

**మహబూబాబాద్, అక్టోబర్.06** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సబ్-ఇన్స్పెక్టర్ మరియు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగ నియమకాల ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ కోసం ఉమ్మడి వరంగల్ పరిధిలోని అర్హులైన SC, ST, BC మరియు మైనారిటీ నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ అందిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి శ్రీ కె. శ్రీనివాస్ రావు ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా సంచాలకులు డాక్టర్ కె. జగన్ మోహన్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ కోచింగ్‌కు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థుల ఎంపిక స్టడీ సర్కిల్ నిబంధనలు, రిజర్వేషన్ రోస్టర్ మరియు డిగ్రీలో సాధించిన మార్కుల ఆధారంగా ఉంటుందని వివరించారు.

దరఖాస్తు ఫారమ్ (అప్లికేషన్ / అక్నాలెడ్జ్‌మెంట్) తో పాటు SSC, , ఇంటర్మీడియట్, డిగ్రీ సర్టిఫికెట్లు, బదిలీ ప్రమాణపత్రం (TC), కులం, ఆదాయం మరియు రెసిడెన్షియల్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు మరియు ఇతర అవసరమైన ధ్రువీకరణ పత్రాలు జతచేసి తమ దరఖాస్తులను సంబంధిత పత్రాలతో కలిపి "షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్, RTC కాలనీ, వడ్డేపల్లి, హనుమకొండ" వద్ద సమర్పించాలని అన్నారు.

దరఖాస్తులను తేది: 06-10-2026 నుండి చివరి తేదీ: 10-10-2026 సాయంత్రం 5:00 గంటల వరకు సమర్పించవచ్చని ఇతర వివరాల కొరకు 9160606862 ఫోన్ నంబర్ ను సంప్రదించగలరని అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ
# - మిషన్ వైవిధ్యం - యాసంగి లో ఆరుతడి పంటల సాగు

మన మీ వార్త అక్టోబర్ 06 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

– ఎల్ నినో, వర్షాభావ పరిస్థితుల్లో బోర్లు, బావులు కింద నిత్య ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్, నిమ్మగడ్డి, కూరగాయలు, మల్బరీ, ఉల్లి, మునగ, పండ్లు, పూలు, మొదలైన మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలి.

కురవి, డోర్నకల్. /మహబూబాబాద్, అక్టోబర్.06 స్వయం సహాయక సంఘాల ద్వారా "పంట మార్పిడి" చేసి ప్రతీ మండలంలో అన్ని రకాల కూరగాయలు, ఆయిల్ పామ్, పండ్ల తోటలు, పూల తోటలు, మల్బరీ, చిరు ధాన్యాలు, అపరాలు, నూనె గింజలు వంటి పలు పంటలతో పాటు నూతన పంటలైన ఔషధ మరియు సుగంధ తైల పంటలు కొబ్బరి, కోకో, అవకాడో పంటల సాగుతో అధిక ఆదాయం. అవసరానికి తగ్గట్టుగా పంటలు సాగు చేయాలి.

పంట మార్పిడి నీ పాటించాలి ప్రతి గ్రామంలో బోర్లు బావులు కింద 50 ఎకరాలలో ఆదాయం ఇచ్చే మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్ ఫామ్, కూరగాయలు పండ్లు పూలు, మల్బరీ, ఉల్లి, నూనె గింజలు, చిరుధాన్యాలు,మొదలైనవి సాగు చేయాలి. సేంద్రియ పద్ధతులు, ప్రకృతి సేద్యం చేయాలి.

స్వయం సహాయ సంఘాల ద్వారా కూరగాయల పందిర్లు,కూరగాయల సాగు కు రాయితీలు తక్కువ నీరు, ఆధునిక పద్దతులైన ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ట్రెల్లీస్, పందిరి సాగు, సేంద్రీయ సాగు వంటి పద్ధతులను పాటించాలి ప్రజలు రోజు వారీగా తినే కూరగాయలను ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలి.



Mulakalapalli లో మల్చింగ్ , బిందు సేద్యం తో సాగు చేస్తున్న బంతి పూలు, చామంతి పూలు తోటలను పరిశీలిస్తున్న దృశ్యం

ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న, మండల ఐకేపీ ఏపీఎం దుర్గారావు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, ఐకెపి సంఘాల సభ్యులు, రైతులు, తదితరు లు పాల్గొన్నారు.

# ఆగండి... ఆలోచించండి...అడుగు వేయండి!

– సైబర్ మోసాల వలలో పడకండి...అప్రమత్తంగా ఉండండి
– తెలియని లింకులు, ఫోన్ కాల్స్‌కు స్పందించొద్దు: జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి, ఐపిఎస్
– మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేయాలి

వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6 మీ వార్త :




సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వనపర్తి జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి, ఐపిఎస్ సూచించారు. అక్టోబర్ 2026ను నేషనల్ సైబర్ సెక్యూరిటీ అవేర్‌నెస్ మంత్‌గా నిర్వహిస్తున్న నేపథ్యంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సూచనల మేరకు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో రూపొందించిన సైబర్ క్రైమ్ అవగాహన పోస్టర్లను ఎస్పీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, తెలియని ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులు, అనుమానాస్పద ఆఫర్లకు ప్రజలు స్పందించవద్దని సూచించారు.పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో మోసాలు, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, లోన్ యాప్‌లు, అధికారుల పేరుతో ఇంపర్సనేషన్, ఆన్‌లైన్ షాపింగ్, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వంటి ఆకర్షణీయమైన ఆఫర్లను చూపించి సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని ఎస్పీ తెలిపారు.అత్యాశే సైబర్ నేరగాడి ఆయుధం అని గుర్తించాలని, తెలియని వ్యక్తులను నమ్మి డబ్బులు పంపవద్దని హెచ్చరించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ , పిన్ , పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు.

**మోసపోతే ఆలస్యం చేయొద్దు...1930కు కాల్ చేయండి...**

సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. అలాగే cybercrime .gov .in ద్వారా కూడా ఫిర్యాదు నమోదు చేయవచ్చని తెలిపారు. సకాలంలో సమాచారం అందిస్తే మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు,అక్టోబర్ నెల మొత్తం వనపర్తి జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థలు, మార్కెట్లు, సూపర్ మార్కెట్లు, కమ్యూనిటీ ప్రాంతాలు, ప్రజలు అధికంగా గుమికూడే ప్రదేశాల్లో సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు.దసరా, బతుకమ్మతో పాటు ఇతర ప్రజా సమూహ కార్యక్రమాలను కూడా సైబర్ అవగాహన కార్యక్రమాలకు వేదికలుగా వినియోగించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ గిరిబాబు, డిసిఆర్బి డీఎస్పీ బాలాజీ, ఐటీ సెల్ ఎస్సై నరేష్, సైబర్ క్రైమ్ ఎస్సై తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించాలి

– మంత్రులు పొంగులేటి, శ్రీధర్‌బాబుకు టీయూడబ్ల్యూజే కుత్బుల్లాపూర్ కమిటీ వినతి

మీ వార్త / కుత్బుల్లాపూర్ :



జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి అర్హులైన వారికి గృహ వసతి కల్పించాలని టీయూడబ్ల్యూజే కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కమిటీ ప్రభుత్వాన్ని కోరింది. కుత్బుల్లాపూర్‌లో జరిగిన గృహ సముదాయ భవనాల శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబులను సంఘం ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు.

జర్నలిస్టుల ఇళ్ల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని మంత్రి పొంగులేటి తెలిపారు. అర్హులైన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిబాబా, కార్యదర్శి మల్లేష్, శ్రీనివాస్, జనార్దన్‌రెడ్డితో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్

– ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో ఏర్పాటు
– పట్టభద్రుల ఓటర్లకు దరఖాస్తు, పత్రాలు, నమోదు ప్రక్రియపై సహాయం

వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 మీ వార్త :




**వనపర్తి టౌన్ న్యూస్ :** ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు.ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అర్హతలు, అవసరమైన పత్రాలు, దరఖాస్తు విధానం, ఓటు నిర్ధారణ తదితర అంశాలపై హెల్ప్ డెస్క్ ద్వారా పట్టభద్రులకు సమాచారం, సహకారం అందించనున్నట్లు తెలిపారు.ఓటరు నమోదుపై సందేహాలకు పరిష్కారం,పట్టభద్రుల ఓటర్లకు ఓటరు నమోదు ప్రక్రియలో ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేయడంతో పాటు, అవసరమైన మార్గదర్శకత్వం అందించేందుకు హెల్ప్ డెస్క్ పనిచేయనుంది. అర్హత కలిగిన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఎమ్మెల్సీ ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.సంప్రదించాల్సిన వివరాలు,

పట్టభద్రుల ఓటరు నమోదు, సమస్యల పరిష్కారం, సందేహాల నివృత్తి కోసం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆదిత్యను సంప్రదించవచ్చని తెలిపారు.?? సంప్రదించాల్సిన ఫోన్: 9573729979,అర్హులైన ప్రతి ఒక్కరూ హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకుని ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు.

## 210 మంది చిన్నారులు.. కేవలం 2 తరగతి గదులు!

- వల్లభ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో వసతుల కొరత
- చెట్ల కింద.. వరండాల్లోనే పాఠాలు.. ప్రత్యేక వంటగది లేక ఇబ్బందులు
- గేటు లేక భద్రతపై ఆందోళన.. విద్యార్థులందరికీ డ్రస్సులు, షూలు అందలేదనే ఫిర్యాదులు
- ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు.. సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి

వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 మీ వార్త :



**వనపర్తి టౌన్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ.. వనపర్తి పట్టణంలోని వల్లభ్‌నగర్ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాఠశాలలో సుమారు 210 మంది విద్యార్థులకు కేవలం రెండు తరగతి గదులు ఉండటంతో బోధనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చెట్ల కింద.. వరండాల్లో పాఠాలు!**

విద్యార్థుల సంఖ్యకు సరిపడా తరగతి గదులు లేకపోవడంతో కొంతమంది విద్యార్థులకు చెట్ల కింద, వరండాల్లో తరగతులు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. ఒకే గదిలో ఎక్కువ మంది విద్యార్థులు ఉండాల్సి రావడంతో బోధన, విద్యార్థుల ఏకాగ్రతపై ప్రభావం పడే అవకాశం ఉందని తల్లిదండ్రులు చెబుతున్నారు.

**ఒకే ప్రదేశంలో ఎన్నో అవసరాలు...**

పాఠశాలలో మౌలిక వసతుల కొరతతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమాచారం. ముఖ్యంగా ప్రత్యేక వంటగది లేకపోవడంతో వరండాలోనే వంట చేయాల్సి వస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. వంట సమయంలో పొగ విద్యార్థులకు ఇబ్బంది కలిగించే అవకాశం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పాఠశాలకు గేటు ఎక్కడ?**

పాఠశాలకు సరైన గేటు లేకపోవడంపైనా తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ఆవరణకు రక్షణ లేకపోవడం వల్ల చిన్నారుల భద్రతపై అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు. రాత్రివేళల్లో పాఠశాల ప్రాంగణంలో అనధికార వ్యక్తుల సంచారం, అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం లేకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**210 మందిలో 168 మందికే డ్రస్సులు, షూలు?**

పాఠశాలలోని సుమారు 210 మంది విద్యార్థుల్లో 168 మందికే డ్రస్సులు, షూలు అందాయని, మిగిలిన విద్యార్థులకు అందలేదనే అంశాన్ని కూడా ఫిర్యాదులో ప్రస్తావించినట్లు సమాచారం. అర్హులైన విద్యార్థులందరికీ ప్రభుత్వ పథకాల ద్వారా అందాల్సిన సామగ్రి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు**

పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ పట్టణాధ్యక్షుడు బత్తిని మధు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదులు నిర్మించాలని, పాఠశాలకు గేటు ఏర్పాటు చేయాలని, ప్రత్యేక వంటగది కల్పించాలని, విద్యార్థులందరికీ డ్రస్సులు, షూలు అందేలా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు సమాచారం.

**అధికారుల స్పందన ఎప్పుడు?**

210 మంది చిన్నారులకు రెండు గదులే సరిపోతున్నాయా? విద్యార్థులందరికీ అవసరమైన వసతులు అందుతున్నాయా? పాఠశాలకు గేటు ఎందుకు ఏర్పాటు కాలేదు? ప్రత్యేక వంటగది ఏర్పాటులో జాప్యానికి కారణమేంటి? అనే ప్రశ్నలు తల్లిదండ్రుల్లో వ్యక్తమవుతున్నాయి.

విద్యాశాఖ అధికారులు పాఠశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులను గుర్తించాలని, అవసరమైన అదనపు తరగతి గదులు, గేటు, వంటగది, ఇతర మౌలిక వసతులు కల్పించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. చిన్నారులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన, సౌకర్యవంతమైన విద్యా వాతావరణం కల్పించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు..

## స్కూల్ తండాలో బీఆర్ఎస్‌లో చేరికలు

- కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరిన పలువురు
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువాలు
- కేసీఆర్ హయాంలోని సంక్షేమ పథకాలే ఆకర్షించాయని చేరిన వారి వెల్లడి

వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 మీ వార్త :



**పెద్దమందడి మండల న్యూస్ :** పెద్దమందడి మండల కేంద్రంలోని స్కూల్ తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి




బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సమక్షంలో వారు పార్టీలో చేరగా, ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు.బీఆర్ఎస్‌లో చేరిన వారిలో గ్రామ యువత అధ్యక్షుడు ఎం. రాకేష్, ఎం. శ్రీను, ఎం. లచ్చ, ఎం. రమేష్, ఎం. ఛతురు, ఎం. నారమ్మ, ఎం. ముత్యాలమ్మ, నిజామా, నరేష్ తదితరులు ఉన్నారు.కేసీఆర్ పాలనపై ఆకర్షితులయ్యామని వెల్లడి,

ఈ సందర్భంగా పార్టీలో చేరిన గ్రామ యువత ప్రతినిధులు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు హయాంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై తమకు అసంతృప్తి ఉందని, అందుకే కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరినట్లు వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్‌ను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

కండువాలు కప్పి ఆహ్వానం...బీఆర్ఎస్‌లో చేరిన వారిని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, కార్యకర్తలు ప్రజలతో నిరంతరం మమేకమై పనిచేయాలని ఆయన సూచించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి..

## హన్మకొండ ప్రతీ బుక్ డిజిటలైజేషన్ కావాలి

- నిర్వాహణ సరిగ్గా ఉండాలి
- డిజిటల్ లైబ్రరీ సేవలు ఉండాలి
- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త అక్టోబర్ 06

వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతి యువకులకు సాధారణ పాఠకులకు మెరుగైన వసతులు కల్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు మంగళవారం స్థానిక సెంట్రల్ లైబ్రరీ ని కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సందర్శించారు

ఈ సందర్బంగా పూర్తి అయిన రీడింగ్ హాల్ పనులను కలెక్టర్ పరిశీలించి... అందులో కావాలిసిన మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు

అనంతరం లైబ్రరీ లో ఉన్న పుస్తకాల నిర్వహణ ని, ఇంటర్ నెట్ సెక్షన్ ని అలాగే మిషన్ ద్వారా పుస్తకాలను తీసుకునే విధానాన్ని, లైబ్రరీ పరిసరాలను పరిశీలించారు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువతి,



యువకులతో కలెక్టర్ మాట్లాడి... ఎక్కడ నుండి వచ్చారు, దేనికి ప్రిపేర్ అవుతున్నారు అని తదితర వివరాలని అడిగి తెలుసుకున్నారు

ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ....అన్నీ రీడింగ్ రూముల్లో తగిన వసతులు ఏర్పాటు చేయాలన్నారు ప్రభుత్వ ఉద్యోగాలకు, ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం అవసరమైన తాజా స్టడీ మెటీరియల్, పుస్తకాలను అందుబాటులో ఉంచాలాన్నారు

అలాగే పుస్తకాల నిర్వహణ సరిగ్గా ఉండాలని, ఏ పుస్తకం ఎక్కడ ఉందో స్పష్టంగా తెలియాలన్నారు



ప్రతీ పుస్తకాన్ని డిజిటలైజేషన్ చేయాలన్నారు లైబ్రరీ ప్రాంగణాలను, పుస్తకాల అల్మారాలను నిరంతరం శుభ్రంగా ఉంచాలాన్నారు

అనంతరం డైట్ కాలేజ్ ఆవరణలో నిర్మాణం చేపట్టిన యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ పనులను కలెక్టర్ పరిశీలించి.. సంబంధిత అధికారులకు పలు సూచనలను తెలియజేశారు

ఈ పరిశీలన లో లైబ్రరీ సెక్రటరీ సరితా, తెలంగాణ విద్య మరియు సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ఐజు, ూజు తదితరులు పాల్గొన్నారు

## AUPS బయ్యక్కపేట పాఠశాలను సందర్శించిన ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో

మన మీ వార్త అక్టోబర్ 06 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

**ఏటూరునాగారం:** బయ్యక్కపేటలోని గిరిజన సంక్షేమ ప్రాథమికోన్నత పాఠశాల (ూఖుూ)ను ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సందర్శించి పాఠశాలలోని విద్యా పరిస్థితులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా పీఓ తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల నోట్‌బుక్స్, అభ్యసన స్థాయి, విద్యా ప్రగతిని పరిశీలించి, పాఠ్యాంశాలపై వారికి ఉన్న అవగాహనను తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

అలాగే పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్, డార్మిటరీ తదితర సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేలా పాఠశాల సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు.







విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు తరగతి బోధన, విద్యార్థుల అభ్యసన ప్రగతి, హాజరు మరియు పాఠశాల నిర్వహణపై నిరంతరం దృష్టి పెట్టాలని పీఓ సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు అందేలా చూడాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.

## సబ్-ఇన్‌స్పెక్టర్ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ , వరంగల్ ఉమ్మడి జిల్లా బ్రాంచ్ లోప్రిలిమినరీ ఎగ్జామినేషన్

మన మీ వార్త అక్టోబర్ 06 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

**ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ ...**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో జారీ చేసిన సబ్-ఇన్‌స్పెక్టర్ (ూ×) మరియు పోలీస్ కానిస్టేబుల్ (ౄజ) ఉద్యోగ నియామకాలకు సంబంధించి, వరంగల్ ఉమ్మడి జిల్లాలోని అర్హులైన ూజ, ూు, దీజ, మైనారిటీ నిరుద్యోగ అభ్యర్థులకు ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ వరకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి

**డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు.**

అభ్యర్థుల ఎంపిక: స్టడీ సర్కిల్ నిబంధనలు, రిజర్వేషన్ రోస్టర్/రిజర్వేషన్ నిష్పత్తి మరియు డిగ్రీలో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయడం


ప్రకటన

జరుగుతుంది అని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ములుగు జిల్లా అధికారి కొమురయ్య ,ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ సంచాలకులు డాక్టర్ కె జగన్ మోహన్ అన్నారు దరఖాస్తుతో సమర్పించవలసిన పత్రాలు

ూ×/ూజ పోస్టులకు దరఖాస్తు చేసిన అప్లికేషన్ / అక్‌నాలెడ్జ్‌మెంట్ ఫారం ూజ ,ఇంటర్మీడియట్ డిగ్రీ సర్టిఫికేట్ ుజ కులశీ ఆదాయశీ రెసిడెన్షియల్ ఆధార్ కార్డు

అవసరమైన ఇతర ధ్రువీకరణ పత్రాలు అభ్యర్థులు తమ దరఖాస్తులను మరియు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్, ుజ కాలనీ, వడ్డేపల్లి, హనుమకొండ నందు సమర్పించాలి.

దరఖాస్తుల స్వీకరణకు తేదీ: 06-10-2026 నుండి దరఖాస్తుల పరిశీలన సమర్పణకు చివరి తేదీ 10-10-2026 సాయంత్రం 5:00 గంటల వరకు సమర్పించాలి.

మరిన్ని వివరాల కోసం స్టడీ సర్కిల్ 9160606862 సంప్రదించగలరు.

## హనుమకొండ :పంటకోత ప్రయోగాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త అక్టోబర్ 06 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

పంటల దిగుబడి అంచనా కోసం నిర్వహించే పంటకోత ప్రయోగాలను నిర్దేశిత శాస్త్రీయ పద్ధతిలో, కచ్చితత్వంతో నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు.

మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా ప్రణాళిక, వ్యవసాయ శాఖల క్షేత్రస్థాయి అధికారులకు పంటకోత ప్రయోగాల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ పంటకోత ప్రయోగాల ద్వారా సేకరించే దిగుబడి వివరాలు ప్రభుత్వం తీసుకునే అనేక కీలక విధానపరమైన నిర్ణయాలకు ఆధారంగా ఉంటాయని తెలిపారు. కనీస మద్దతు ధర నిర్ణయం, ధాన్యం సేకరణ, ఆహార భద్రత, పంటల బీమా, ఎగుమతి--దిగుమతి విధానం, ద్రవ్యోల్బణ నియంత్రణ తదితర అంశాల్లో ఈ వివరాలు కీలకంగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

పంటకోత ప్రయోగాల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, క్షేత్రస్థాయిలో ప్రతి ప్రయోగాన్ని నిర్దేశిత నిబంధనలు, శాస్త్రీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. సేకరించే దిగుబడి వివరాలు కచ్చితంగా, నాణ్యంగా ఉండేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్







ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి బి. సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో 100 వరి, 20 మొక్కజొన్న, 60 పత్తి, 10 ఎండు మిరప పంటకోత ప్రయోగాలను నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.



జిల్లా వ్యవసాయ అధికారి వి. విజయ్ చంద్ర మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో నిర్వహించే పంటకోత ప్రయోగాలను పర్యవేక్షకులు తప్పనిసరిగా పర్యవేక్షించి, నాణ్యమైన, విశ్వసనీయమైన దిగుబడి వివరాలను సేకరించాలని సూచించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో హన్మకొండ, పరకాల డివిజన్ల వ్యవసాయ సహాయ సంచాలకులు, ప్రణాళిక శాఖ గణాంక అధికారి, మండల వ్యవసాయ అధికారులు, ఉప గణాంక అధికారులు, మండల ప్రణాళిక గణాంక అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ పరకాల ఇందిరా మహిళా డెయిరీ ప్లాంట్ లే అవుట్, నిర్మాణ డిజైన్లను త్వరగా సిద్ధం చేయాలి

**– పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**మన మీ వార్త అక్టోబర్ 06 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో దామెరలో ఏర్పాటు చేస్తున్న పరకాల ఇందిరా మహిళా డెయిరీ లేఅవుట్, డిజైన్ పై హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయితో కలిసి వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమావేశం

హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న పరకాల ఇందిరా మహిళా డెయిరీ ప్లాంట్ లే అవుట్, నిర్మాణ డిజైన్లను త్వరగా సిద్ధం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.

మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో దామెర మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న పరకాల ఇందిరా మహిళా డెయిరీ లేఅవుట్, డిజైన్ పై హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయితో కలిసి వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమావేశం నిర్వహించారు.





ఈ సమావేశంలో మహిళా డెయిరీ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన వివిధ అంశాల పురోగతిపై ఎమ్మెల్యే, కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఇందులో భాగంగా దామెరలో ఏర్పాటు చేస్తున్న డెయిరీ ప్లాంట్ యొక్క సివిల్ వర్క్స్, లేఅవుట్ ప్లాన్ , బీఎంసీయూల కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పాల డెయిరీ భవన నిర్మాణ డిజైన్ లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. డెయిరీ ప్లాంట్ నిర్మాణ పనులకు అవసరమైన డిజైన్లను త్వరగా సిద్ధం చేసి తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా సంగెం మండలంలో ఏర్పాటు చేయనున్న బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ల (బీఎంసీయూ )కొనుగోలు ప్రక్రియను జిల్లా స్థాయి కమిటీ ద్వారా తుది నిర్ణయం తీసుకున్న సంస్థల నుంచి వెంటనే పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ మేన శ్రీను, పంచాయతీరాజ్ ఈఈ రాజగోపాల్ రావు, ఆరిజిన్ కన్సల్టెంట్ ప్రతినిధి వైవియన్ రెడ్డి, అదనపు డీఆర్డిఓ వెంకటేశ్వర్లు, డిపిఎం సరిత ఏపీఎం దివాకర్ రాయి పరకాల ఇందిరా మహిళా డెయిరీ మేనేజర్లు కృష్ణ, సృజన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల ఆటోను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు... మహిళ మృతి

**– జమ్ములమ్మ దర్శనానికి వెళ్తుండగా ఘోర ప్రమాదం!**

**– మరో నలుగురి పరిస్థితి విషమం... మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలింపు**

**– కిష్టగిరి సమీపంలో విషాదం...ప్రమాదంపై పోలీసుల దర్యాప్తు**

**వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 మీ వార్త :**







**వనపర్తి రూరల్ న్యూస్ :** జమ్ములమ్మ దేవత దర్శనానికి వెళ్తున్న భక్తుల ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన ఘటనలో ఓ మహిళ మృతి చెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడిన ఘటన వనపర్తి జిల్లాలో విషాదం నింపింది. కిష్టగిరి గ్రామ సమీపంలో జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో వనజ (40) అనే మహిళ తీవ్ర గాయాలతో సంఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు సమాచారం.వనపర్తి జిల్లా కేంద్రంలోని 9వ వార్డుకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన సుమారు 10 మంది జమ్ములమ్మ దేవత దర్శనం కోసం పెబ్బేరు మండలం శేరుపల్లికి ఆటోలో బయలుదేరారు. ఈ క్రమంలో కర్నూలు నుంచి వనపర్తి వైపు వస్తున్న వనపర్తి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కిష్టగిరి గ్రామ సమీపంలో భక్తులు ప్రయాణిస్తున్న ఆటోను ఢీకొట్టినట్లు సమాచారం.

**అక్కడికక్కడే మహిళ మృతి...**

బస్సు ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న వనజ తీవ్రంగా గాయపడి సంఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు సమాచారం. మరో నలుగురికి తీవ్ర గాయాలు కావడంతో వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించగా, మిగిలిన గాయపడిన వారికి వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

**ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు...**

ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలను పరిశీలిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.జమ్ములమ్మ దర్శనానికి బయలుదేరిన కుటుంబంలో ఒక్కసారిగా విషాదం నెలకొనడంతో మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు.

# టీయూడబ్ల్యూజే-హెచ్143 నూతన అధ్యక్షుడు రాఘవ రెడ్డికి ఘన సన్మానం

**పటాన్ చేరు అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి :**

**– ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన అధ్యక్షుడికి జర్నలిస్టుల శుభాకాంక్షలు**

పటాన్‌చెరు నియోజకవర్గ టీయూడబ్ల్యూజే (హెచ్-143) నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్ట్ దూలిపాళ్ల రాఘవ రెడ్డి(టీవీ9)కి తోటి జర్నలిస్టులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు రాఘవ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, జర్నలిస్టుల ఐక్యతను మరింత బలోపేతం చేయాలని కోరారు.నూతన అధ్యక్షుడి నాయకత్వంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం సంఘం మరింత చురుగ్గా పనిచేయాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ముక్కగల్ల యాదన్న, జోగినాథ్, శ్రీనివాస్, రాజ నర్సింహా, శ్రీకాంత్, జక్కిరెడ్డి శేఖర్ రెడ్డి, మన్నే ప్రసాద్, చందు తదితరులు పాల్గొన్నారు.





# బహదూర్‌పల్లి జూనియర్ కాలేజీకి మరో 7 క్లాస్‌రూమ్‌లు

**– కలెక్టర్ మను చౌదరి హామీ.. స్థల పరిశీలనకు అధికారులకు ఆదేశం**

**మీ వార్త / కుత్బుల్లాపూర్ :**

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులను మరింత మెరుగుపరిచేందుకు బహదూర్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మరో ఏడు తరగతి గదులు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ మను చౌదరి హామీ ఇచ్చారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మండలం బహదూర్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం కలెక్టర్ మను చౌదరి సందర్శించారు. కళాశాలలోని విద్యార్థుల సంఖ్య, తరగతి గదులు, ప్రయోగశాలలు, మరుగుదొడ్లు తదితర వసతులను పరిశీలించి ప్రిన్సిపల్ నాగేంద్రను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రస్తుతం ఉదయం ఇంటర్మీడియట్, మధ్యాహ్నం డిగ్రీ తరగతులు నిర్వహిస్తున్నామని, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా మరో ఏడు తరగతి గదులు అవసరమని ప్రిన్సిపల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కలెక్టర్.. భవనం పై అంతస్తులో తరగతి గదుల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించేందుకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లను పంపిస్తామని తెలిపారు. పరిశీలన అనంతరం అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో దుండిగల్ మండల తహసీల్దార్ రాజేశ్వర్‌రెడ్డి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## నాయి బ్రాహ్మణ సంఘం వెంకటాపూర్ మండల కమిటీ ఎన్నిక

**మన మీ వార్త అక్టోబర్ 06 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :**



నాయి బ్రాహ్మణ సంఘం వెంకటాపూర్ మండలం కేంద్రంలో పాలంపేట గ్రామంలో సమావేశమై మండల కమిటీని ఎన్నుకోవడం జరిగినది. మండల కమిటీ అధ్యక్షులుగా నడిగోటి ప్రభాకర్ ను ఎన్నుకోవడం జరిగినది. గౌరవ అధ్యక్షులుగా వేల్పుగొండ మధు, ముఖ్య సలహాదారులుగా మాచర్ల రాజు మొగిలిచర్ల మొగిలి,ప్రధాన కార్యదర్శిగా మొగిలిచర్ల అనిల్ , ఉపాధ్యక్షులుగా అన్నం రాజ్ కుమార్, మొగిలిచర్ల శరత్, శ్రీరాముల రాజు, ప్రచార కార్యదర్శి నడిగోటి శ్రీనివాస్, కార్యదర్శి మురహరి సంపత్, కోశాధికారి మాచర్ల కోటి, కార్యవర్గసభ్యులుగా వేల్పుగొండ సతీష్, తుదితరులను ఎన్నుకోవడం జరిగినది. ఈ మండల కమిటీని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు వేల్పుగొండ సతీష్ , ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి శ్రీనివాస్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ మురాహరి శ్రీకాంత్, కోశాధికారి నడిగోటి వేణు,కార్యదర్శి సూత్రపు కర్ణాకర్, జిల్లా అధికార ప్రతినిధి వేల్పుగొండ రఘువీర్, ములుగు మండల అధ్యక్షుడు చిక్కుల శివాజీ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పుగొండ సతీష్ మాట్లాడుతూ ఇప్పటికే నాయి బ్రాహ్మణ సంఘం రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాలలో వెనుకంజలో ఉన్నందున నాయి బ్రాహ్మణులు అందరూ ఐక్యమత్యంతో కలిసి రావాలని, అన్ని రంగాలలో ముందుకు వెళ్లే విధంగా రాబోయే తరాలకు ఆదర్శంగా ఉండే విధంగా కార్యాచరణ చేపట్టాలని పిలుపునివ్వడం జరిగినది.

## భద్రకాళి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన వరంగల్ సీపీ ఎన్. శ్వేతా, ఐపీఎస్ .

**మన మీ వార్త అక్టోబర్ 06 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :**



వరంగల్ నగరంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ భద్రకాళి దేవస్థానంలో ఈ నెల 11 వ తేదీ నుండి ప్రారంభం కానున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ముందస్తు భద్రతా ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఉత్సవాల సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ తరపున చేపడుతున్న చర్యలను సిపి గారు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయ పరిసరాలు, క్యూలైన్లు, పార్కింగ్ స్థలాలు మరియు భద్రతా విభాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, అడిషనల్ డీసీపీ (అడ్మినిస్ట్రేషన్) రాయల ప్రభాకర్ రావు, హన్మకొండ ఏసీపీ నర్సింహారావు, ట్రాఫిక్ ఏసీపీ టి.సత్యనారాయణ, మట్టెవాడ, ఇంతేజర్ గంజ్, మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్లు, ఆలయ పాలక మండలి, అర్చకులు పాల్గొన్నారు.

## వరంగల్‌లో రెండు రోజుల పాటు నీటి సరఫరాకు అంతరాయం

**మన మీ వార్త అక్టోబర్ 06 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :**

**జిడబ్ల్యూఎంసి అక్టోబర్ 6 :**పైప్‌లైన్ లీకేజీ కారణంగా మడికొండ రైల్వే ట్రాక్ సమీపంలో రేపు మరమ్మతు పనులు చేపట్టనున్నారు. దీంతో 60 ఎంఎల్‌డీ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఔూ) నుంచి నీటి సరఫరాను =బుధ, గురువారం) రెండు రోజుల పాటు నిలిపివేయడం లేదా అంతరాయం కలిగే అవకాశం ఉందని జిడబ్ల్యూఎంసీ సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

దీంతో పరకాల, వర్ధన్నపేట, ఘన్‌పూర్, వరంగల్ తూర్పు నియోజకవర్గాల పరిధిలోని పలు ప్రాంతాల్లో నీటి సరఫరాపై ప్రభావం పడనుంది.

ప్రభావిత ప్రాంతాలు:

పార్కల్ నియోజకవర్గం:
స్తంభంపల్లి, వసంతాపూర్, దుప్పకుంట, గాడెపల్లి, బొల్లికుంట.

వర్ధన్నపేట నియోజకవర్గం:
నక్కలపల్లి, ఆలీపూర్, జక్కలోద్ది, అమ్మవారిపేట, బట్టుపల్లి, కడిపికొండ, రాంపేట, కుమ్మరిగూడెం, అయోధ్యాపురం, తారాలపల్లి, మడికొండ, బాలాజీనగర్, దేవన్నపేట, ఎల్లాపూర్, మునిపల్లి.

ఘన్‌పూర్ నియోజకవర్గం:
రాంపూర్, ఉనికిచర్ల, టేకులగూడెం.

వరంగల్ తూర్పు నియోజకవర్గం:
శివనగర్, పుప్పాలగుట్ట, చింతల్, ఫోర్ట్ వరంగల్, శంభునిపేట, రంగశాయిపేట, సుభాష్‌నగర్, కరీమాబాద్, పెరుకవాడ, మిల్స్ కాలనీ, బీరన్నకుంట.

మరమ్మతు పనులు పూర్తయిన అనంతరం నీటి సరఫరాను పునరుద్ధరించనున్నట్లు తెలిపారు. ప్రభావిత ప్రాంతాల ప్రజలు రెండు రోజుల పాటు నీటిని ముందుగానే నిల్వ చేసుకోవాలని ఆయన సూచించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన సిరికొండ

**చిట్యాల అక్టోబర్ 06 మీ వార్త :**



చిట్యాల మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను మంగళవారం మాజీ స్పీకర్ శాసనమండలి ప్రతిపక్ష నేత శ్రీ సిరికొండ మధుసూదనా చారి పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. మండలంలోని తిరుమలాపురం గ్రామంలోని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కంచర్ల మధు నాగరాజు నానమ్మ కంచర్ల సమ్మక్క ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చల్లగరిగ గ్రామం లో పార్టీ కార్యకర్త బోయిని సుమన్ తల్లి సారక్క మృతిచెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చారు మృతుల కుటుంబాలకు అన్ని విధాల సహకరిస్తానని తెలిపారు



ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చింతల రమేష్ ముదిరాజ్ .ఇజ్జిగిరి ఆనందం. ఎండి శంషోద్దీన్ , ఉప్పుల కిరణ్. బొంకూరి సమ్మయ్య. ఇంజపల్లి చంద్రమౌళి .పెండ్లి ఆదిరెడ్డి .నల్ల నవీన్ .గోపగాని నరేష్. దాసరపు సురేష్ .కొడపాక రమేష్. నోముల రంజిత్ .కట్ల రమేష్. రఘుపతి జన్నె రమేష్ .కొర్రి సతీష్ .గద్దల రాజు. నగరం రాజు .కంచర్ల లక్ష్మీపతి. తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు ఘన సన్మానం

**చిట్యాల, అక్టోబర్ 6 (మీ వార్తా) :**

ప్రధానమంత్రి సేవా సంకల్ప కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లను భారతీయ జనతా పార్టీ చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లను శాలువాలతో సత్కరించి వారి సేవలను అభినందించారు.

ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు గర్భిణులు బాలింతలకు అవసరమైన పోషకాహారాన్ని అందిస్తూ వారి ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలతో పాటు చిన్ననాటి నుంచే మెదడు చురుకుదనం శారీరక అభివృద్ధికి అవసరమైన పోషకాలను అందించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని పేర్కొన్నారు.
గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు గర్భిణులు బాలింతల ఆరోగ్య పరిరక్షణలో అంగన్వాడీ టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. వారి సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చింతల సంధ్యారాణి పుల్ల భాగ్యలక్ష్మి కనకం సుజాత. అరుణ జ్యోతితో .పాటు బీజేపీ నాయకులు చింతల రాజేందర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సొసైటీ చైర్ పర్సన్ వల్లె శ్రీనివాస్

**ఖానాపురం, అక్టోబర్ 6 (మల్లేష్ వార్త ప్రతినిధి):**



ఖానాపురం మండలంలోని బండమీదిమామిడి తండాలో జీపి నిధులనుండి సుమారు రెండు లక్షల 50వేల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఖానాపురం సొసైటీ చైర్ పర్సన్ వల్లె శ్రీనివాస్ ,బండమీదిమామిడి తండా గ్రామ సర్పంచ్ బోడ రమేష్ లు కలిసి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే సహకారంతో గ్రామాలలో ప్రజలకు అవసరమైన మౌళికవసతులు కల్పించి ,గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇంఛార్జ్ నాంచారి కుమారస్వామి, సొసైటీ పర్సన్ దేవినేని వేణుగోపాల్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు బోడ వెంకన్న, ఎస్.కె కమలోద్దిన్, ఉప సర్పంచ్ బానోత్ స్వామి, మాజీ సర్పంచ్ భూక్య నరసింహనాయక్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చాక్లెట్ల ఆశ చూపి చిన్నారులను తీసుకెళ్లే యత్నం!

- బౌరంపేట్‌లో అనుమానితుడిని పట్టుకున్న స్థానికులు.. పోలీసుల అదుపులో విచారణ

**మీ వార్త / కుత్బుల్లాపూర్ :**



బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో చిన్నారులను కిడ్నాప్ చేసేందుకు యత్నించినట్లు అనుమానిస్తున్న ఓ వ్యక్తి వ్యవహారం మంగళవారం కలకలం రేపింది. చాక్లెట్ల ఆశ చూపి ఇద్దరు చిన్నారులను ఆటోలో తీసుకెళ్లేందుకు ప్రయత్నించినట్లు స్థానికులు గుర్తించి అతడిని పట్టుకున్నారు.

అనంతరం స్థానికులు అతడిని ప్రశ్నించగా, విషయం పోలీసులకు చేరింది. సమాచారం అందుకున్న దుండిగల్ పోలీసులు అక్కడికి చేరుకుని అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నారు. స్థానికుల దాడిలో గాయపడిన అతడిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు.

అతడి వద్ద పలు గుర్తింపు కార్డులు లభించగా, వాటిలో వేర్వేరు పేర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చిన్నారులను తీసుకెళ్లేందుకు నిజంగా ప్రయత్నించాడా? అతడి వద్ద వేర్వేరు ఐడీలు ఎందుకు ఉన్నాయి? అనే కోణాల్లో పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలిసింది.

## రైతులందరికీ పట్టాలు ఇవ్వాలి

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఆర్డీఓ ఉమారాణికి వినతిపత్రం

**నర్సంపేట, అక్టోబర్ 6 (మల్లేష్ ,వార్త ప్రతినిధి ) :**



అర్హులైన ప్రతి రైతు భూమికి పట్టా పాస్‌బుక్ అందించాలని కోరుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఆర్డీఓ ఉమారాణికి ఖానాపురం సొసైటీ చైర్‌పర్సన్ వల్లె శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతులు వినతిపత్రం అందజేశారు.వరంగల్ జిల్లా ఖానాపురంమండలంలోని ధర్మారావుపేట,మంగళవారిపేట, బుదరావుపేట గ్రామాల్లోని రెవెన్యూ భూములకు సంబంధించి అర్హులైన రైతులందరికీ పట్టాలు మంజూరు చేయాలనిఈసందర్భంగా రైతులు కోరారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతుకు పట్టా పాస్‌బుక్ అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ నాంచారి కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు ముదురు కుమారస్వామి, బొమ్మగాని నవీన్, నునావత్ మోహన్, దేవేందర్, , మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పులిగిల్ల నాగరాజు యాదవ్,మాజీ ఎంపీటీసీ మూడు పుల్‌సింగ్, ఉపసర్పంచ్‌లు కొనకటి రాజు, భూషబోయిన రాజు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్య పరిష్కారానికి కోలా శ్రీకాంత్ ముదిరాజ్ చొరవ

- బస్‌షెల్టర్ల ఏర్పాటుకు అధికారుల పరిశీలన

**మీ వార్త/కుత్బుల్లాపూర్ :**

ప్రజల రవాణా సమస్యపై జోనల్ కమిషనర్ తక్షణమే స్పందించారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆదేశాల మేరకు సాయిబాబానగర్ చౌరస్తా, సాయిబాబానగర్ మెయిన్ రోడ్, సూరారం మెయిన్ రోడ్‌లలో బస్‌షెల్టర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు.

వినతిపై స్పందించిన జోనల్ కమిషనర్ మంగళవారం సాయిబాబానగర్‌లో పర్యటించి,



సాయిబాబానగర్ చౌరస్తాలో బస్‌స్టాప్, సూరారం మెయిన్ రోడ్‌లో బస్‌షెల్టర్ ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను పరిశీలించారు.

ప్రజల సమస్యపై వెంటనే స్పందించిన జోనల్



కమిషనర్‌కు కోలా శ్రీకాంత్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

## ఆధారాలు లేకుండా విద్యా వ్యవస్థపై నిందలు మోపడం దారుణం

- ఖానాపురం ఎంఈఓ వెంకట్రామ్

**ఖానాపురం అక్టోబర్ 6 (మీ వార్త ప్రతినిధి ,మల్లేష్ ) :**

ఖానాపురం మండలం మంగళవారిపేట జడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన ఇద్దరు విద్యార్థినుల విషయంలో చోటుచేసుకున్న ఘటనపై వాస్తవాలను నిర్ధారించకుండా, ఎలాంటి ఆధారాలు లేకుండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపై బాధ్యతారాహిత్య ఆరోపణలు చేయడం పూర్తిగా అసమంజసమని ఖానాపురం ఎంఈఓ వెంకట్రామ్ అన్నారు.

ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థినిల సంఘటనను ఆసరాగా చేసుకుని విద్యా వ్యవస్థపై నిందలు మోపేందుకు ఉపయోగించుకోవడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

అందుబాటులో ఉన్న ఎఫ్ఆర్ఎస్ హాజరు వివరాల



ప్రకారం విద్యార్థినుల చివరి హాజరు 26-09-2026. ఆ తర్వాత వారు పాఠశాలకు రాకపోవడంతో ఉపాధ్యాయులు మొబైల్ ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రులను సంప్రదించేందుకు ప్రయత్నించారు. ఎస్ఏ--1 పరీక్షలకు సంబంధించిన సమాచారాన్ని అందించేందుకు కూడా ప్రయత్నించినట్లు విచారణలో వెల్లడైంది. అయితే విద్యార్థుల పరిస్థితి, వారి ఆచూకీపై ఉపాధ్యాయులకు స్పష్టమైన సమాచారం అందలేదు. 28-09-2026న విద్యార్థినులు పాఠశాలకు హాజరు కాలేదు. అదే రోజు సాయంత్రం వారి తల్లిదండ్రులే పోలీసులను ఆశ్రయించి మిస్సింగ్ ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు మహబూబాబాద్, హైదరాబాద్ ప్రాంతాల్లో జరిగినట్లు అందుబాటులో ఉన్న సమాచారంతో స్పష్టమవుతోంది. అనంతరం పోలీసుల జోక్యంతో విద్యార్థినులను ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లుగా తెలిసిందన్నారు.

ఒక సంఘటనపై పూర్తి విచారణ జరగకముందే తీర్పు చెప్పడం, ఆధారాలు లేకుండా వ్యక్తుల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ప్రచారం చేయడం తగదన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీధర్

- ప్రధాన కార్యదర్శి గా అమరేందర్ ఏకగ్రీవ ఎన్నిక
- రెండోసారి అవకాశం కల్పించిన కాంగ్రెస్ నేత దానగాళ్ల యాదగిరి
- కృతజ్ఞతలు తెలిపిన - శ్రీధర్

**బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్ 6 (మన మీ వార్త) :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్‌నగర్ ప్రభుత్వ డబుల్ బెడ్‌రూమ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.
అధ్యక్షుడిగా చిప్పల శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా తుక్కోజీ అమరేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దానగాళ్ల యాదగిరి మాట్లాడుతూ,గత రెండేళ్లుగా చిప్పల శ్రీధర్ తన సహకారంతో కాలనీలో



పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు.

డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారుల కోరిక మేరకు శ్రీధర్‌కు మరోసారి అధ్యక్షుడిగా అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.నూతన కమిటీ కాలనీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.
అధ్యక్షుడిగా ఎన్నికైన చిప్పల శ్రీధర్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో మరోసారి అవకాశం కల్పించిన దానగాళ్ల యాదగిరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన సహకారంతో కాలనీలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానన్నారు. గత రెండేళ్లుగా తనతో కలిసి పనిచేసిన కమిటీ సభ్యులు, మహిళలు, లబ్ధిదారులకు ధన్యవాదాలు తెలిపారు.
కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గోపు రాములు,కాలనీ యూత్ అధ్యక్షులు గడ్డి రమేష్, కమిటీ సభ్యులు, మహిళలు, డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## భారత జాతీయ కర్మ చారిస్ వైస్ చైర్మన్ హర్దీప్ సింగ్ గిల్ మరియు గ్రేటర్

**పరకాల ప్రతినిధి మన మీ వార్త :**

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆర్.వి కర్ణన్ గార్లను సన్మానించిన ఆల్ ఇండియా సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోదా రామకృష్ణ

ఈరోజు భారత జాతీయ సఫాయి కర్మ చారి కమిషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వైస్ చైర్మన్ హర్దీప్ సింగ్ గిల్ హైదరాబాద్ పర్యటనలో సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో కమిషనర్ ఆర్.వి కర్ణన్ గారిని మర్యాదపూర్వకముగా కలిసి వారిని సన్మానించి ఏర్పాటుచేసిన సమావేశంలో హాజరైన ఆల్ ఇండియా సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ వాల్మీకి గారు, జాతీయ కార్యదర్శి మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోదా రామకృష్ణ గారు, హైదరాబాద్ సిటీ ఆర్గనైజింగ్ జనరల్ సెక్రెటరీ దేవేందర్ చిందాలియా , (వారి యొక్క బృందం). కార్మికుల సమస్యల పట్ల సాదరంగా వారి యొక్క ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యమైన డిమాండ్ సఫై కార్మికులను కాంట్రాక్టు పద్ధతి ఎత్తివేసి ప్రభుత్వమే వారికి నెలసరి వేతనం ఇవ్వాలి. అని వినతి పత్రాలు ఇచ్చి, కార్మికుల సమస్యల పక్షాన మాట్లాడడం జరిగింది. అనంతరం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆర్ .వి కర్ణన్ గారిని, ఈరోజు విచ్చేసిన ముఖ్య గౌరవాధ్యక్షుడు నేషనల్ కమిషన్ ఫర్ సఫాయి



కర్మచారిస్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వైస్ చైర్మన్ హర్దీప్ సింగ్ గిల్ గార్లను సన్మానించడం జరిగింది

## మనోహరాబాద్ ఎంఎస్ఎఫ్, ఎంఆర్పిఎస్, బొజ్జా జెండా ఊపి ప్రారంభించిన బొజ్జా సైదులు.

**మనోహరాబాద్ అక్టోబర్ 6 మన మీ వార్త ప్రతినిధి :**

మెదక్ జిల్లా ఎమ్మెస్ఎఫ్ ఎమ్మార్పీఎస్ ఉస్మానియ యూనివర్సిటీ ప్రతినిధుల జాతీయ సదస్సకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు జిల్లా ఇంచార్జ్ బొజ్జ సైదులు ఆధ్వర్యంలో మనోహరాబాద్ మండలం నుండి జెండా ఊపి ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే జాతీయ సదస్సుకు జిల్లా నుండి వివిధ మండలాల జిల్లా కార్యకర్తల ఆధ్వర్యంలో మనోహరాబాద్ నుండి బయలుదేరిన విద్యార్థులు బయలుదేరారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఉషన్నగల్ల మురళీ మాదిగ,మాజీ అధికార ప్రతినిధి ఎన్నెల్లి సుధాకర్ మాదిగ, మనోహరాబాద్ మండల



ఇంచార్జ్ వరగంటి మురళీ మాదిగ , డప్పు కృష్ణ మాదిగ యువతీ యువకుల ఆధ్వర్యంలో బయలుదేరారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ బిడ్డకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

**మీ వార్త అక్టోబర్ 6 సూర్యాపేట జిల్లా ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా కేంద్రం.... గవర్నర్ కోటలో ఖాళీ అయ్యే ఎమ్మెల్సీ పదవిని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కూతురు డాక్టర్ పవిత్ర వాణి గారికి ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు అప్ప శ్రీనివాసరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

ఈరోజు ఉదయం 11 గంటలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కస్తూరి బజారులోని అప్పం వీరయ్య స్మారక భవనంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు అప్పం శ్రీనివాస రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 30వ తేదీన సిరిసిల్ల బహిరంగ సభలో పద్మశాలి కులస్తులకు సరైన గౌరవం గుర్తింపు ఇస్తానని ప్రకటించారని, ఇచ్చిన మాట ప్రకారం స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారుడు బ డుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిస్వార్థంతో తన చివరి క్షణాల వరకు ప్రత్యేక



కొరకు పోరాటం చేసిన త్యాగశీలి గొప్ప నాయకుడు, తెలంగాణ రాష్ట్ర రాష్ట్రం కొరకు తన మంత్రి పదవి కి రాజీనామా చేసిన తొలి ఉద్యమ నాయకుడు అయిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాబుజీ కుమార్తె డాక్టర్ పవిత్ర వాణి కి గవర్నర్ కోట లో ఎమ్మెల్సి పదవిని ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన త్యాగానికి వారి కుటుంబం నుండి ఉన్న ఏకైక కుమార్తె కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి కొండా లక్ష్మణ్ బాపూజీ గౌరవించాలని బాపూజీ కాంగ్రెస్ పార్టీ కి తెలంగాణ సమాజానికి చేసిన త్యాగానికి సేవలకు గుర్తింపుగా ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలమల్ల నర్సింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం నగేష్, కౌన్సిలర్ నాగుల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి పొన్నం వెంకన్న, యలగందుల సుదర్శన్, చేనేత సహకార సంఘం ప్రధాన కార్యదర్శి జీవనపల్లి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ యలగందుల సాయి, మిట్టకోల యుగంధర్, బాల్నే క్రాంతి, పోట్ట బత్తుల గోవర్ధన్, పులిపాటి వెంకటేశ్వర్లు, చేపూరి లక్ష్మణ్, యాన్నం ఉమేష్, రాపోలు ఉపేందర్, వోల్టాస్ జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ, ఆశా వర్కర్ల సేవలకు కీర్తి రెడ్డి అభినందనలు

**పరకాల ప్రతినిధి మన మీ వార్త :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా: రేగొండ మండలం భాగిర్తిపేట గ్రామంలో సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి గారు, బీజేపీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లను శాలువాలతో సత్కరించి అభినందించారు.

ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యం, పోషణ కోసం అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు అందిస్తున్న సేవలు ఎంతో కీలకమైనవని అన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న వారి కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

"చిన్నారుల ఆరోగ్యం, పౌష్టికాహారం, ప్రాథమిక విద్యతో పాటు గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తున్న వారి కృషిని గుర్తించి గౌరవించడం మనందరి బాధ్యత" అని కీర్తి రెడ్డి అన్నారు.

జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి గారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ, ఆశా వర్కర్లు ప్రజలకు చేరువగా ఉంటూ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. మహిళలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణ విషయంలో వారు నిర్వహిస్తున్న బాధ్యతలు ఎంతో ముఖ్యమైనవని తెలిపారు.



ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో మహిళలు, చిన్నారుల సంక్షేమం, ప్రజారోగ్యం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని కీర్తి రెడ్డి తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

అనంతరం కీర్తి రెడ్డి నిషీధర్ రెడ్డి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందుతున్న సేవలు, పౌష్టికాహారం, కేంద్రంలోని సౌకర్యాలను పరిశీలించారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు వెన్నంపల్లి పాపన్న గారు, జిల్లా ఇన్‌చార్జి దశమంత రెడ్డి, గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీలత--తిరుపతి గౌడ్ , సీనియర్ నాయకులు కరికంటి రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు శ్రీపతి సంతోష్, బూత్ అధ్యక్షులు శ్రీపతి సతీష్, శ్రీరాముల రాజు, లోకుల నరేష్, శ్రీపతి కిరణ్, సౌందర్య, పెరుమాండ్ల భద్రయ్య, మై భారత్ జిల్లా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి, బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విపక్షాల 'సేవ్ డెమొక్రసీ' పాదయాత్ర

ఓటు చోరీ అంశం, సీఈసీ ఏకపక్ష నిర్ణయాలపై రగులుతున్న విపక్షాలు ఈసీ ముట్టడికి దిగాయి. సేవ్ డెమోక్రసీ పేరుతో పార్లమెంట్ నుంచి నిర్వచన్ సదన్ వరకు విపక్ష ఎంపీలు భారీ పాదయాత్ర చేపట్టారు. ూ×= పేరుతో ఏకంగా 13 కోట్ల ఓట్లను గల్లంతు చేశారని ఆరోపిస్తున్న విపక్షాలు, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి. ర్యాలీలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ, జైరాం రమేశ్ సహా పలువురు విపక్ష నేతలు పాల్గొన్నారు. చేతుల్లో భారీ బ్యానర్లు పట్టుకుని నినాదాలు చేస్తూ దూసుకెళ్లారు. నీతి ఆయోగ్ ఆఫీస్ వద్ద పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపైనే బైఠాయించారు. కేంద్ర ప్రభుత్వానికి, జ్ఞానేశ్ కుమార్?కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాహుల్ తదితరులు బారికేడ్లు ఎక్కిమరీ ముందుకు వెళ్లే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత రాహుల్?, ప్రియాంక సహా పలువురు కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. బస్సులో తరలించారు.

ూ×= పేరుతో దేశవ్యాప్తంగా దాదాపు 13 కోట్ల ఓట్లను తొలగించారని ఇది భారత రాజకీయ చరిత్రలోనే అతిపెద్ద మోసమని ఇండీ కూటమి నేతలు మండిపడుతున్నారు. స్వతంత్ర ప్రతిపత్తి గల ఎన్నికల కమిషన్‌ను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తమ కనుసన్నల్లో నడిచేలా వాడుకుంటోందని మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఈ నిర్ణయాలు మిగతా ఎన్నికల కమిషనర్ల ఆమోదం లేకుండానే జరిగాయని కొన్ని నివేదికలను విపక్షాలు ఉటంకిస్తున్నాయి. ఫామ్-6 మార్పులను సుప్రీంకోర్టు ఆమోదించిందంటూ సెప్టెంబర్ 26న ఎన్నికల సంఘం తప్పుదోవ పట్టించిందని సీపీఐ ఎంపీ సంతోష్ కుమార్ ఆరోపించారు. సీఈసీ కాస్త చీటింగ్ ఎలక్షన్ కమిషనర్‌గా మారిపోయారని విపక్ష ఎంపీలు నినాదాలు చేశారు. తక్షణమే ఎస్ఐఆర్‌ను రద్దు చేసి, తొలగించిన ఓటర్లందరినీ తిరిగి జాబితాలో చేర్చాలని విపక్షాలు డిమాండ్ చేశారు.

విపక్ష ఎంపీల ర్యాలీ నేపథ్యంలో దిల్లీలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. పార్లమెంట్ నుంచి నిర్వచన్ సదన్‌కు వెళ్లే మార్గాలన్నింటినీ పోలీసుల అధీనంలోకి తీసుకుని, బ్యారికేడ్లు పెట్టి ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఈసీ కార్యాలయం, మంత్రుల నివాసాల వద్ద పారామిలిటరీ, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ బలగాలను మోహరించారు. భద్రతా కారణాల దృష్ట్యా పలు ప్రాంతాల్లో ఇంటర్నెట్, మొబైల్ డేటా సేవలను సైతం నిలిపివేశారు.

ఇక ఈ నెల 10వ తేదీ నుంచి 20 వరకూ దేశవ్యాప్తంగా శాంతియుత ర్యాలీలను కాంగ్రెస్ పార్టీ నిర్వహించనుంది. ఈ నెల 25 నుంచి నవంబరు 25వ తేదీ వరకూ ఓటు బచావో దేశ్ బచావో సీఈవో హటావో పేరుతో రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ర్యాలీలను పార్టీ నిర్వహించనుంది. గ్రామ స్థాయిలో రచ్చబండలను జరపనుంది. ఈ సమయంలో కార్యకర్తలు



ఓట్లు కోల్పోయిన వారిని కలుస్తారు. ఓటర్ల జాబితాలో వారి పేర్లను చేర్పించేందుకు చర్యలు చేపడతారు. నవంబరు 1వ తేదీన దిల్లీలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరగనుంది. సీఈసీ కార్యాలయం వద్ద మంగళవారం విపక్ష ఇండియా కూటమి నిర్వహించే నిరసనకు తాము హాజరు కాబోమని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రకటించింది.

**'ఇక చాలు బ్రో'**

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాల్సిందేనని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టిన ఆయన "జ్ఞానేశ్ కుమార్, ఇక చాలు బ్రో. రాజీనామా చేసే సమయం ఆసన్నమైంది" అని అన్నారు. దిల్లీలో సేవ్ డెమోక్రసీ పేరుతో విపక్ష ఎంపీలు ర్యాలీ చేస్తున్న సమయంలోనే రాహుల్ ఈ పోస్టు చేయడం గమనార్హం.

**హిట్లర్ తరహా పాలన వస్తుంది!**

మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోదీ సర్కార్?పై తీవ్ర విమర్శలు చేశారు. మోదీ ప్రభుత్వం ప్రజల హక్కులను హరించివేస్తోందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఈసీ పనిచేస్తున్నారని ఖర్గే ఆరోపించారు. "చూడండి, మోదీ ప్రభుత్వం ప్రజల హక్కులన్నింటినీ హరించివేస్తోంది. అందుకే మేము ఆ అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాం. స్వాతంత్రం తర్వాత మనం పొందిన సార్వత్రిక వయోజన ఓటు హక్కును ఈ ప్రభుత్వం ఈ రోజు అంతం చేయడానికి పనిచేస్తోంది. సీఈసీ కేవలం ప్రభుత్వం చేతిలోని ఓ కీలుబొమ్మ. మోదీ, అమిత్ షా ఏమి చెబితే జ్ఞానేశ్ కుమార్? అది చేస్తున్నారు. ఎన్నికల సంఘం పనితీరు ఇలా ఉండడం ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి హానికరం. దీని వల్ల ప్రజాస్వామ్యం నాశనం అవుతుంది. రాజ్యాంగం అంతమవుతుంది. హిట్లర్ తరహా పాలన వస్తుంది. దీనితో మొత్తం ప్రజానీకం బానిసత్వంలోకి నెట్టివేయబడుతుంది. స్వాతంత్రం పొందిన ప్రజలు మరోసారి బానిసత్వంలోకి బలవంతంగా నెట్టబడుతున్నారు" అని ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. అందుకే దీనికి వ్యతిరేకంగా ఇండియా కూటమి నేతలు పోరాడుతున్నారని ఆయన చెప్పారు. తాము కచ్చితంగా తమ లక్ష్యాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**ఓటు హక్కు హరిస్తున్నారు!**

కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఎస్?ఐఆర్? ప్రక్రియ ద్వారా పౌరుల ఓటు హక్కును హరిస్తోందని ఆరోపించారు. ఫారమ్ 6, 7ల్లో చేసిన మార్పులపై ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. "ఇది చాలా తీవ్రమైన సమస్య. 18 ఏళ్ల పైబడిన ప్రతి భారతీయ పౌరుడికి తమకు నచ్చే వ్యక్తి ఓటు వేసే హక్కు ప్రాథమిక హక్కు ఉంటుంది. కానీ ఎన్నిక సంఘం చేపట్టిన ఎస్?ఐఆర్? ప్రక్రియ మన పౌరులను వారి ప్రాథమిక హక్కుకు దూరం చేస్తోంది. అందుకే సుప్రీంకోర్టు కూడా ఈ సమస్యను పరిగణనలోకి తీసుకుందని, ఎస్?ఐఆర్? ప్రక్రియలో ఫారమ్ 6, 7ల్లో మార్పులను ఆందోళనకర అంశాలుగా గుర్తించింది" అని కార్తీ చిదంబరం పేర్కొన్నారు.

2017, 2019, 2022, 2024 ఎన్నికల్లో అక్రమాలు జరిగాయ్! సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా సీఈసీపై తీవ్ర ఆరోపణలు చేశారు. 2017, 2019, 2022, 2024 ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ అక్రమాలకు పాల్పడిందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. "గతంలో కూడా జ్ఞానేశ్ కుమార్?పై ఆరోపణలు వచ్చాయి. 2017. 2019, 2022, 2024ల్లో ఎన్నికల సంఘం అక్రమాలకు పాల్పడింది. ఇక బంగాల్?లో అయితే వారు పూర్తిగా బహిరంగంగానే అక్రమాలకు పాల్పడ్డారు. ఇది ఎవరికీ కనిపించదు? ఇక యూపీ ఉపఎన్నికల్లో ఓట్ల చోరీ ఎలా జరిగిందో స్పష్టంగా కనిపించింది. చండీగఢ్? ట్రిక్?ను ఎవరైనా మరిచిపోగలరా?" అని ఆయన అన్నారు. అందువల్ల సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**మోదీ, షా, జ్ఞానేశ్ రాజీనామా లిచేయాల్సిందే!**

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి నేతలు, మద్దతుదారులు దిల్లీ వీధుల్లో మంగళవారం ర్యాలీ చేశారు. ఆ తర్వాత కూటమికి చెందిన ఎంపీలు నీతి ఆయోగ్ కార్యాలయం సమీపంలో నిరసన చేపట్టారు. ఈ నిరసన ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎన్?సీపీ -ఎస్పీ ఎంపీ సుప్రియా సూలేతోపాటు పలువురు ఇండీ కూటమి నేతలు పాల్గొన్నారు.

## నిధుల అవకతవకలపై విచారణ
## అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు

**- డివిల్పి ఓ సాయి బాబా**

**అక్టోబర్ 6 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి :**



మండలంలోని చేరిలా గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగంపై వచ్చిన ఫిర్యాదుతో తూప్రాన్ డివిల్పి సాయిబాబా మంగళవారం విచారణ చేపట్టారు. పంచాయతీ నిధుల వినియోగంలో గ్రామ సర్పంచ్ లావణ్య ఉపసర్పంచ్ బత్తుల నవీన్ లు అవకతవకలకు పాల్పడని గ్రామానికి చెందినఎర్రోళ్ల రాజు సోమవారం జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు పై స్పందించిన డివిఎల్పిఓ పంచాయతీ చేరుకుని నిధుల వినియోగంపై విచారణ చేపట్టారు. పంచాయతీ నిధులను సర్పంచ్ ఉప సర్పంచ్ పాలనాపరంగా ఏ విధంగా వినియోగించారని అంశంపై సమగ్రంగా విచారణ చేపట్టారు ఫిర్యాదులు పేర్కొన్న ఆరోపణ లకు సంబంధించి రికార్డుల్లో ఏమైనా ఆధారాలు ఉన్నాయని పంచాయతీ కార్యదర్శి తో కలిసి వివరాలు సేకరించారు. అనంతరం డివిల్పి మాట్లాడుతూ వచ్చిన ఆరోపలపై విచారణ వాస్తవాలను జిల్లా కలెక్టర్కు నివేదిక సమర్పిస్తామని తెలిపారు. పంచాయతీలో అవినీతికి పాల్పడితే చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ అధికారులు ప్రజలు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ప్రేమ్ కుమార్‌ను పరామర్శించిన చల్లా..

**పరకాల ప్రతినిధి మన మీ వార్త :**



హనంకొండ జిల్లా నడికుడ: నడికుడ మండలం కంఠాత్మకూరు గ్రామానికి చెందిన దాసారపు ప్రేమ్ కుమార్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు ఆయనను పరామర్శించారు.

ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రేమ్ కుమార్‌కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టీరెడ్డి రాజిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రేవూరి...

**పరకాల ప్రతినిధి మన మీ వార్త :**



పరకాల నియోజకవర్గం పరిధిలోని పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టీరెడ్డి రాజిరెడ్డి ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందగా, వారి చిత్రపటం వద్ద నివాళులర్పించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మండల అధ్యక్షులు కోలేపాక చందు, మాజీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లికట్కూరి స్రవంతి, గ్రామ కమిటీ అధ్యక్షులు కోసారి రాజు, బొజ్జం తిరుపతి మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

## పభుత్వ అధినేతగా 25ఏళ్లు



25 ఏళ్ల సుదీర్ఘ కాలంపాటు ప్రభుత్వ అధినేతగా పనిచేసిన ప్రధాని మోదీ నాయకత్వాన్ని కేంద్ర కేబినెట్ మంగళవారం ప్రశంసించింది. తొలుత గుజరాత్ ముఖ్యమంత్రిగా, ఆ తర్వాత భారత ప్రధానమంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడింది. 'దేశమే ప్రథమం, పౌరుడే తొలి ప్రాధాన్యం' అనే సూత్రంతో ముందుకు వెళ్తున్నారని పేర్కొంది. విశేష జనాదరణ పొందుతూ మూడు లోక్‌సభ ఎన్నికల్లోనూ వరుసగా విజయాలు సాధించారని గుర్తు చేస్తూ, ఈ మేరకు కేంద్ర కేబినెట్ ఓ తీర్మానాన్ని ఆమోదించింది. గుజరాత్‌లో వరుసగా మూడుసార్లు సేవలందించిన మోదీ విజయవంతమైన కార్యక్రమాలు చేపట్టారని, అక్కడ అమలు చేసిన పథకాల స్ఫూర్తితో దేశవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ దార్శనికతతో ముందుకెళ్తున్నారని క్యాబినెట్ వెల్లడించింది. ఇదిలా ఉండగా, ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్, లాజిస్టిక్స్ అథారిటీ-ఝూూ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ఈక్విటీ పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా 10వేల కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసే ప్రతిపాదనకు ఆమోద ముద్రవేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రవాణా రంగంలో పరిశోధన, అభివృద్ధి ప్రాజెక్టుల పర్యవేక్షణకు ఝూూ తోడ్పడనుందని కేంద్ర ఐటీ, సమాచారశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వివిధ మంత్రిత్వ శాఖలు, ఏజెన్సీల మధ్య సమన్వయ లోపాలను అరికట్టి మౌలిక సదుపాయాల కల్పనలో వేగం పెంచేలా ఈ సంస్థ పనిచేస్తుందని వెల్లడించారు. 500 కోట్లు పైబడి చేపట్టే మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల సాంకేతిక అర్హతలను ఝూూ మదింపు చేస్తుందని వివరించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం 10వేల కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటుకు ఆమోదం లభించిందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ గ్రోత్ ఫండ్ ద్వారా మీవీజులకు దీర్ఘకాలంలో అవసరమైన పెట్టుబడులు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తద్వారా వ్యాపార కార్యకలాపాలను విస్తరించుకోవడానికి, నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి వీలవుతుందని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

## సాయంత్రం 4 వరకు ఏ పార్టీ మాతో భేటీకి సమయం కోరలేదు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిల్లీలో చేపట్టిన ధర్నాపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన విడుదల చేసింది. సాయంత్రం 4 గంటల వరకు ఏ రాజకీయ పార్టీ కూడా భేటీకి సమయం కోరలేదని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘాన్ని కలవాలంటే అధికారిక ప్రతినిధి ద్వారా ముందుగా అపాయింట్‌మెంట్ కోరాలని పేర్కొంది. ఇరు పక్షాల పరస్పర అంగీకారంతో భేటీ సమయం ఖరారు చేయడం గతేడాది నిర్దేశించిన విధానమని తెలిపింది. 240 మంది ఎంపీలతో పార్లమెంట్ అనెక్స్‌లో భేటీ నిర్వహించాలని కాంగ్రెస్ నుంచి ప్రతిపాదన వచ్చిందన్న ఈసీ ఆ ప్రతిపాదన అసాధరణమైనదని స్పష్టం చేసింది.

# గవర్నర్ కోటలో సోషల్ ఇంజనీరింగ్



**హైదరాబాద్ :** తెలంగాణ శాసనమండలిలో నవంబర్‌లో మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు ఖాళీ అవుతున్నాయి. మూడు ఎమ్మెల్సీ స్థానాల కోసం పార్టీలో ఊహించని స్థాయిలో పోటీ నెలకొంది. ఇటీవలే ప్రకటించిన పట్టభద్రుల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలు రెండింటినీ రెడ్డి సామాజికవర్గానికే కేటాయించడంపై సోషల్ మీడియా వేదికగా, పార్టీ శ్రేణుల్లో విమర్శలు వ్యక్తమయ్యాయి. అందుకే సామాజిక సమీకరణాలను దారిలోకి తెచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలోని స్థానాలను పూర్తిగా బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు కేటాయించే వ్యూహంతో ముందుకు వెళ్తోంది. ఈ నామినేషన్లలో తెలంగాణ ఉద్యమకారులకు, త్యాగాలు చేసిన కుటుంబాలకు ప్రాధ్యానమివ్వాలనే నిర్ణయం బలంగా వినిపిస్తోంది. ముఖ్యంగా తెలంగాణ తొలితరం ఉద్యమ నేత, ఆత్మగౌరవ ప్రతీక అయిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కుటుంబానికి గవర్నర్ కోటాలో ఓ ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించే ఆలోచనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. పద్మశాలి సామాజికవర్గానికి చెందిన బాపూజీ కుటుంబానికి, వారి కుమార్తెకు ఈ అవకాశం కల్పించడం ద్వారా అటు ఉద్యమకారులను గౌరవించినట్లవుతుందని, ఇటు కీలకమైన బీసీ ఓటు బ్యాంకుకు స్పష్టమైన సంకేతం ఇచ్చినట్లవుతుందని కాంగ్రెస్ భావిస్తోంది. ఈ మూడు స్థానాల భర్తీతో పార్టీలోని అసంతృప్తిని చల్లార్చడమే కాకుండా, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పక్కా సామాజిక ప్రాతిపదికను సిద్ధం చేసుకోవాలని అధిష్టానం యోచిస్తోంది. పద్మశాలి, గౌడ, ముదిరాజ్ లేదా ఎస్సీ సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం వహించే సీనియర్ నేతలు, కేడర్‌లో పట్టున్న ఉద్యమకారుల పేర్లను నివేదికల రూపంలో సేకరిస్తున్నారు. గ్రాడ్యుయేట్ స్థానాల్లో ఓపెన్ కేటగిరీకి ప్రాధాన్యత లభించడంతో, ఈ నోటిఫికేషన్‌లో అణగారిన వర్గాలకే పెద్దపీట వేయకపోతే సామాజిక న్యాయం నినాదానికి విఘాతం కలుగుతుందనే అభిప్రాయం పార్టీ అగ్రనేతల్లోనూ నెలకొంది. గవర్నర్ కోటా నామినేషన్ల చట్టబద్ధత, నియామకాల ప్రక్రియపై గతంలో కోర్టు కేసులు నడవడం, సుప్రీంకోర్టు పరిణామాలు కూడా ఈ నామినేషన్లపై ప్రభావం చూపే అవకాశం ఉందని తెలుస్తోంది. న్యాయపరమైన అంశాలను అధిగమించి, రాజ్యాంగ నిబంధనలకు కట్టుబడి కళలు, సామాజిక సేవ, సాహిత్యం లేదా ప్రజా సేవలో అనుభవం ఉన్న బీసీ, ఎస్సీ నేపథ్యమున్న నాయకుల పేర్లను గవర్నర్ ఆమోదానికి సిఫార్సు చేయాలని మంత్రివర్గం సన్నాహాలు చేస్తోంది. నవంబర్ ఎమ్మెల్సీ రగడ కాంగ్రెస్ పార్టీకి అటు ఉద్యమకారులను ఆదుకోవడానికి, ఇటు సామాజిక న్యాయాన్ని నిలబెట్టుకోవడానికి ఒక రాజకీయ అవకాశంగా మారింది. కొండా లక్ష్మణ్ బాపూజీ కుటుంబానికి దక్కే అవకాశంతో పాటు మిగిలిన రెండు స్థానాల్లో ఎవరికి చోటు లభిస్తుందనేది తెలంగాణ పొలిటికల్ వర్గాల్లో ఆసక్తికర చర్చగా మారింది. బీసీ, ఎస్సీల మేళవింపుతో కూడిన ఈ వ్యూహం ఫలిస్తే, రేవంత్ రెడ్డి మార్క్ సోషల్ ఇంజనీరింగ్‌కు క్షేత్రస్థాయిలో మంచి మైలేజ్ లభించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# ప్రతిపక్షం స్థాయికి కాక్రోచ్‌లు




**న్యూఢిల్లీ :** భారత జాతీయ రాజకీయాల్లో ప్రధాన ప్రతిపక్షాలు ఇతరులకు తోక పార్టీలుగా మారిన తీరు దేశ ప్రజాస్వామిక చరిత్రలోనే మునుపెన్నడూ చూడని విచిత్ర స్థితిని ఆవిష్కరిస్తోంది. వందేళ్లకు పైగా చరిత్ర, దశాబ్దాల పాటు దేశాన్ని పాలించిన నేపథ్యం ఉన్న కాంగ్రెస్ పార్టీ మొదలుకుని.. ప్రాంతీయ అస్తిత్వాలతో పుట్టుకొచ్చిన విపక్షాల వరకు అన్నీ నేడు స్వయంప్రకటిత కాక్రోచ్ జనతా పార్టీకి తోకలుగా మారిపోయాయి. ప్రజాసమస్యలపై స్వతంత్రంగా ప్రజలను కూడగట్టి ఉద్యమాలు నిర్మించే సత్తా నశించిపోవడంతో, సోషల్ మీడియా ఆధారిత కాక్రోచ్ బ్యాండ్‌వాగన్‌ను ఎక్కి తమ ఉనికిని కాపాడుకునేందుకు విపక్షాలన్నీ తహతహలాడుతున్నాయి. తాము అజెండా నిర్దేశించాల్సింది పోయి, ఒక అపరిపక్వ డిజిటల్ గ్రూప్ వెనుక దాక్కుని యాత్రలు, ధర్నాలు నిర్వహించడం ప్రధాన విపక్షాల రాజకీయ శూన్యతను స్పష్టంగా బయటపెడుతోంది. ఇటీవల ముంబైలోని శివాజీ పార్క్, దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికలుగా కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్‌తో జరిగిన నిరసనలను గమనిస్తే ఈ రహస్యం సులువుగానే అర్థమవుతుంది. ఎన్నికల సంఘంపై నిందలు వేయడమే ఏకైక పనిగా పెట్టుకున్న ఇండియా కూటమి పార్టీలు, నేరుగా తమ పార్టీ జెండాలతో బయటకు వస్తే ప్రజల్లో మైలేజ్ రాదని గ్రహించాయి. అందుకే సీజేపీ అనే బోర్డును ముందుంచి, తెరవెనుక నుంచి కాంగ్రెస్, ఆప్, లెఫ్ట్ తదితర విపక్షాలు ఈ ఉద్యమాలకు తెరతీశాయి. పేరుకు యువత, జెన్-జీ ఆందోళనలని సోషల్ మీడియాలో డబ్బా కొట్టుకుంటున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో బారికేడ్లను నెట్టి, పోలీసులతో ఘర్షణ పడుతూ అరెస్టులవుతున్న వారిలో అత్యధికులు ఆయా రాజకీయ పార్టీల అనుబంధ విద్యార్థి, యువజన విభాగాల కార్యకర్తలేనన్నది బహిరంగ రహస్యం. వాస్తవానికి నేటి సరికొత్త తరం యువతకు తమ కెరీర్, నైపుణ్యాలు, ఉద్యోగావకాశాలు, స్టార్టప్‌లే ప్రధానం తప్ప.. ఇలాంటి రాజకీయ ముసుగుల కోసం నెలల తరబడి రోడ్లెక్కి నిరసనలు చేసే తీరిక, ఆసక్తి ఎంతమాత్రం లేవు. కేవలం కొందరు డిజిటల్ ఇన్‌ఫ్లుయెన్సర్లు, సోషల్ మీడియా రీల్స్ సరదాతో వైరల్ అవుతున్న హైటెక్ ఆందోళనకారులను అడ్డం పెట్టుకుని, పార్టీల క్యాడర్‌ను తరలించి ఒక కృత్రిమ ప్రజా తిరుగుబాటును సృష్టించేందుకు విపక్షాలు పడరాని పాట్లు పడుతున్నాయి. ప్రస్తుతం దేశ రాజకీయ ముఖచిత్రంలో అసలైన ప్రధాన ప్రతిపక్షంగా కాక్రోచ్ లే వ్యవహరిస్తుండగా, పార్లమెంట్‌లో కూర్చున్న కాంగ్రెస్ వంటి వ్యవస్థాగత పార్టీలన్నీ నామమాత్రపు డమ్మీ లుగా మిగిలిపోయాయి. కేంద్ర ప్రభుత్వాన్ని విధానపరంగా నిలదీయడంలో, పాలనాపరమైన వైఫల్యాలపై ప్రజల్లో బలమైన చర్చను లేవనెత్తడంలో అధికారిక విపక్షాలు ఘోరంగా చేతులెత్తేశాయి. తమ స్వయంకృతాపరాధాలతో ప్రజల విశ్వసనీయతను కోల్పోయి, ఇప్పుడు ఒక నాన్-పొలిటికల్, నాన్-సీరియస్ గ్రూప్ విసిరే ఎంగిలి రొట్టెల కోసం, వారు కల్పించే వేదికల మైలేజ్ కోసం వెంపర్లాడే దుస్థితికి దేశంలోని ప్రతిపక్షాలన్నీ దిగజారాయి. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సైతం తన ప్రధాన ప్రతిపక్ష పాత్రను అధికారికంగానే కాక్రోచ్ జనతా పార్టీకి రాసిచ్చేస్తే మంచిదేమో అన్న సెటైర్లు రాజకీయ విశ్లేషకుల నుంచి వినిపిస్తున్నాయి. ప్రజాక్షేత్రంలో ప్రజల నాడిని పట్టుకుని పోరాడే దమ్ము లేక, ప్రతీదానికీ ఈవీఎంలు, ఎన్నికల సంఘం అంటూ సాకులు వెతుక్కుంటూ కాలం గడిపే పార్టీలకు రాజకీయం చేయడం చేతకానట్లే.

# హిజ్రాల దందాలో పురుషులు



**హైదరాబాద్:** హైదరాబాద్: నగరంలో బహిరంగ ప్రదేశాల్లో డబ్బులు డిమాండ్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు కీలక చర్యలు చేపట్టారు. తాజాగా జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఓ ఃఓచి కారును అడ్డుకుని డబ్బులు డిమాండ్ చేసిన ఘటనలో నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసుల దృష్టికి వెళ్లింది. పోలీసుల వివరాల ప్రకారం.. నిందితులు మహిళల మాదిరిగా చీరలు ధరించి, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల వేషధారణలో రోడ్డుపైకి వచ్చారు. అనంతరం జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఓ ఃఓచి కారును అడ్డుకుని అందులో ఉన్న వ్యక్తి నుంచి డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. నలుగురు కలిసి కారును అడ్డుకోవడంతో వాహనదారుడు ఇబ్బందికి గురైనట్లు తెలుస్తోంది. ఈ మొత్తం వ్యవహారాన్ని కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది వైరల్‌గా మారింది. ఈ వీడియోపై స్పందించిన పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు. అనంతరం కారును అడ్డుకున్న నలుగురిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ప్రాథమిక విచారణలో వారు పురుషులేనని, డబ్బులు వసూలు చేయాలనే ఉద్దేశంతో మహిళల మాదిరిగా దుస్తులు ధరించినట్లు పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్, మార్కెట్లు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఇతర రద్దీ ప్రాంతాల్లో డబ్బులు అడుగుతున్న కొందరి వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఫిర్యాదులు గతంలోనూ వచ్చాయి. కొన్నిసార్లు డబ్బులు ఇవ్వకపోతే ఒత్తిడి చేయడం, వాహనాలను అడ్డుకోవడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని పలువురు ఫిర్యాదు చేస్తున్నారు. ఇటీవల ఓ గృహప్రవేశ కార్యక్రమానికి వెళ్లిన కొందరు వ్యక్తులు భారీ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసిన ఘటన కూడా చర్చనీయాంశంగా మారింది. ఒక మహిళను ఇబ్బంది పెట్టి రూ.50 వేల వరకు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఇలాంటి ఘటనలపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలనే డిమాండ్లు పెరిగాయి. అయితే ఈ ఘటనలను మొత్తం ట్రాన్స్‌జెండర్ సమాజానికి ఆపాదించకూడదని సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు. చట్టవిరుద్ధంగా డబ్బులు వసూలు చేసే వ్యక్తులపై వారి లింగ గుర్తింపుతో సంబంధం లేకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. జూబ్లీహిల్స్ ఘటనలో నలుగురి అరెస్టుతో మరోసారి నగరంలో బహిరంగ ప్రదేశాల్లో డబ్బుల వసూళ్ల అంశం చర్చకు వచ్చింది. ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా వాహనాలను అడ్డుకోవడం, బెదిరింపులకు పాల్పడటం వంటి చర్యలను సహించబోమని పోలీసులు స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. వైరల్ వీడియో ఆధారంగా ప్రారంభమైన ఈ కేసులో తదుపరి దర్యాప్తులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## త్వరగా తేల్చండి

-మొదటిపేజీ తరువాయి

జారీ చేశారు. అంతేకాకుండా, సంబంధిత రెవెన్యూ రికార్డులను సమర్పించాలంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి నోటీసులు ఇవ్వాలని స్పష్టం చేశారు.

సర్వే నంబర్ 325లోని భూమిని అమరవీరుల కుటుంబాల కోసం కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. అక్కడ 'అమరవీరుల కాలనీ' నిర్మించి, వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని సూచించారు. ఈ నిర్మాణ బాధ్యతలను హౌసింగ్ బోర్డుకు అప్పగిస్తూ, జూన్ 2వ తేదీ నాటికి పూర్తి చేయాలని గడువు విధించారు.

మాజీ సీఎం కేసీఆర్‌కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిసరాల్లోని ప్రభుత్వ, అసైన్డ్ భూములపై సమగ్ర విచారణ జరపాలని గతంలో అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించిన విషయం తెలిసిందే. ఆ ఆదేశాల మేరకే రెవెన్యూ అధికారులు ఇటీవలి వారాల్లో ఈ ప్రాంతంలో సర్వే నిర్వహించి, నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

## నేడే చివరి రోజు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో అత్యధిక దరఖాస్తులు హైదరాబాద్ జిల్లాలోనే ఉండగా ములుగు జిల్లాలో కేవలం 785 వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువగా ఫామ్-6లే వచ్చాయి. కొత్తగా ఓటు కోసం 4,40,942 మంది దరఖాస్తు చేసుకున్నారు. చిరునామా లేదా ఇతర వివరాల మార్పు కోసం అందిన ఫామ్-8లు 2 లక్షల 81,443 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఫామ్-6,8లోనూ సగానికిపైగా హైదరాబాద్ క్యూర్‌లోనే ఉన్నాయి. కొన్ని రోజులుగా వివాదంగా మారిన ఫామ్-7లు రాష్ట్రవ్యాప్తంగా 27,555 మాత్రమే వచ్చినట్లు సీఈవో కార్యాలయం తెలిపింది.

హైదరాబాద్‌లోని గోషామహల్, ముషీరాబాద్ వంటి నియోజకవర్గాల్లో బీఎల్‌ఏలు బల్క్‌గా ఫామ్-7 దరఖాస్తులు సమర్పిస్తున్నట్లు రాజకీయ పార్టీలు ఆరోపిస్తున్నాయి. అయితే ఇప్పటి వరకు హైదరాబాద్ జిల్లాలో కేవలం 5,077 మాత్రమే ఫామ్-7లు వచ్చినట్లు సీఈవో కార్యాలయం పేర్కొంది. వాటిలో 4,802 అప్లికేషన్లు ఇంకా విచారణ దశలోనే ఉన్నాయని తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఫామ్-7తో పాటు అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌లు 7,56,180 రాగా పరిష్కరించనవి కేవలం 41,776 మాత్రమే. మిగతా 7,14,401 దరఖాస్తులు ఇంకా విచారణ దశలోనే ఉన్నాయి. అభ్యంతరాలు, క్లెయిమ్ పరిష్కారానికి నవంబరు 5 వరకు గడువు ఉంది. మరోవైపు నోటీసుల ప్రక్రియ కొనసాగుతోంది. నవంబరు 11 వరకు నోటీసుల జారీ, హియరింగ్ ప్రక్రియ పూర్తి చేసి నవంబరు 9న తుది ఓటరు జాబితాను కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రకటించనుంది.

## వచ్చే నెల నుంచి మరింత పెరగనున్న కరెంట్ బిల్లు

-మొదటిపేజీ తరువాయి

చేపట్టిన ఈఆర్‌సీ ఇందులో వ్యవసాయానికి సంబంధించిన రూ.2,214.99 కోట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచే వసూలు చేసుకోవాలని డిస్కంలకు తెలిపింది. మిగిలిన రూ.5,420.23 కోట్లను వ్యవసాయేతర కనెక్షన్ల వినియోగదారుల నుంచి వసూలు చేసుకోవచ్చని తెలిపింది. కొత్తగా రైతు డిస్కం ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో ఈ పిటిషన్లను కొంతకాలం పెండింగ్ పెట్టాలని ప్రభుత్వం ఈఆర్‌సీకి గత మార్చిలో విజ్ఞప్తి చేసింది. దాంతో వీటిపై ఉత్తర్వులు జారీ చేయకుండా ఈఆర్‌సీ ఆపేసింది. సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా తాజాగా మళ్లీ ఈఆర్‌సీ ఆదేశాలు జారీ చేసింది.

**ట్రూ-అప్ ఛార్జీలు అంటే?**

కరెంట్ కొనుగోలుకు వాటికి మించి ఖర్చైనా, రెవెన్యూ రాబడి అంచనాల కంటే తక్కువ వచ్చినా దాని లోటును భర్తీ చేసుకునే ప్రక్రియలో వసూలు చేసుకునే సొమ్మునే ట్రూ-అప్ అని అంటారు. ఇలా 2022-23లో విద్యుత్ కొనుగోలుకు అదనంగా చేసిన ఖర్చును, 2023-24 రెవెన్యూ లోటును కలిపి తెలంగాణలో ట్రూ-అప్ ఛార్జీల పేరుతో డిస్కంలు వసూలు చేస్తాయి. ప్రతి ఆర్థిక సంవత్సరంలో డిస్కంలు ఎంత కరెంటును కొనాలి? వినియోగదారుల నుంచి ఎంత రెవెన్యూ (రాబడి) వస్తుందనే అంచనాలను తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి ప్రతి ఏడాది మార్చిలో ఆమోదించి తదుపరి ఉత్తర్వులను జారీ చేస్తుంది.

**ఉత్తర డిస్కంలో 26 నెలలు, దక్షిణ డిస్కంలో 29 నెలలు**

ట్రూ-అప్ ఛార్జీలను వచ్చే నెల నుంచి జారీ చేసే కరెంటు బిల్లుల నుంచే ప్రారంభించాలని డిస్కంలను ఈఆర్?సీ ఆదేశించింది. 2022-23, 2023-24లలో ప్రతి కనెక్షన్‌కు ఎన్ని యూనిట్లు వాడారనేది అంశాన్ని పరిగణలోకి తీసుకుని పరిశీలించి, మొదటి నెల (నవంబరు) బిల్లులో యూనిట్‌కు 30 పైసలు, ఆ తర్వాత నెల నుంచి 50 పైసల చొప్పున ట్రూ అప్? ఛార్జీలు వసూలు చేయాలని స్పష్టం చేసింది. ఎస్పీడీసీఎల్ సంస్థ(డిస్కం) పరిధిలోని వినియోగదారుల నుంచి వచ్చే 29 నెలలపాటు ఎన్?పీడీసీఎల్? పరిధిలో రాబోయే 26 నెలలపాటు ఈ ట్రూ అప్? ఛార్జీలు వసూలు చేయాలని సూచించింది. సాధారణ కరెంటు బిల్లుకు ఇది అదనపు వసూలు అయినందున వినియోగదారులపై మరింత ఆర్థికభారం పడనుంది. తెలంగాణలో ఉచిత విద్యుత్ విధానం అమలవుతున్న నేపథ్యంలో వ్యవసాయ కనెక్షన్ల వినియోగదారులపై నేరుగా ట్రూ-అప్ ఛార్జీలను విధించరు. వ్యవసాయ రంగానికి సంబంధించిన రూ.2,214.99 కోట్లను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్నే అడగాలని డిస్కంలకు ఈఆర్‌సీ స్పష్టం చేసింది.

**బిల్లులో ప్రత్యేకంగా చూపాల్సిందే**

ట్రూ-అప్ ఛార్జీ ఎంత వసూలు చేస్తున్నారనేది ప్రతినెలా జారీ చేసే కరెంటు బిల్లులో ప్రత్యేకంగా చూపాలని ఈఆర్?సీ చెప్పింది. అది ఏ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిందో నెలవారీ వినియోగ పరిమాణం, వర్తించిన యూనిట్ రేటును కూడా బిల్లులో స్పష్టంగా చూపాలని ఆదేశించింది. ఇతర ఛార్జీలతో ఈ ట్రూ-అప్‌ను కలపకూడదని ఈఆర్?సీ సూచించింది. 2022-23 విద్యుత్ కొనుగోలు అదనపు వ్యయం - రూ.5,186.29 కోట్లు 2023-24 రెవెన్యూలోటు - రూ.2,448.93 కోట్లు మొత్తం ట్రూ-అప్ - రూ.7,635.22 కోట్లు

## కరవు కోరల్లో మండలాలు

-మొదటిపేజీ తరువాయి

సేకరించి, నిబంధనల ప్రకారం కరవు మండలాలను గుర్తించాలని సూచించారు. నైరుతి రుతుపవనాల (జూన్-సెప్టెంబర్) వర్షపాతంతో పాటు 12 ప్రామాణికాంశాలను పరిగణనలోకి తీసుకుని అక్టోబర్ చివరి నాటికి నివేదికను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఎల్ నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించినందున, దీనికి అవసరమైన సమగ్ర సమాచారంతో మరో నివేదికను సిద్ధం చేయాలని సీఎస్ ఆదేశించారు. కరవు పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. త్వరలో మంత్రుల బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి, ప్రభావిత మండలాలను కరవు ప్రాంతాలుగా ప్రకటించి, రాష్ట్రానికి తగిన ఆర్థిక సాయం అందించాలని కోరనుంది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల కాలంలో తెలంగాణలో 17 శాతం వర్షపాతం లోటు నమోదైంది. గతంలో సుమారు 235 మండలాల్లో కరవు పరిస్థితులు ఉండవచ్చని అంచనా వేయగా, తాజా అంచనాల్లో ప్రకారం ఆ సంఖ్య 320కి పెరిగింది.

## వివాహితపై కానిస్టేబుల్ అత్యాచారం..
## వీడియోలతో బెదిరించి రూ.1.30 లక్షలు వసూలు

**జయశంకర్ భూపాలపల్లి :** పదో తరగతి నాటి పరిచయాన్ని ఆసరాగా చేసుకొని ఓ వివాహితపై టీజీఎస్పీ కానిస్టేబుల్ అత్యాచారానికి పాల్పడ్డాడు. అంతేకాకుండా ఆ వీడియోలను రహస్యంగా చిత్రీకరించి బ్లాక్‌మెయిల్ చేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి తన భర్తతో కలిసి కరీంనగర్‌లో నివసిస్తోంది. ఆమెకు పదో తరగతిలో పరిచయమైన ఉదయ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని టీజీఎస్పీ ఎనిమిదో బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. పాత పరిచయంతో ఆమెతో తరచూ ఫోన్‌లో మాట్లాడేవాడు. ఈ ఏడాది మార్చి 3న కరీంనగర్‌లో ఉదయ్ ఆమెపై అత్యాచారం చేశాడు. ఆ దృశ్యాలను రహస్యంగా చిత్రీకరించాడు. అనంతరం ఆ వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పెడతానంటూ బెదిరిస్తూ పలుమార్లు లైంగికంగా వేధించాడు. అంతేకాకుండా వీడియోలను బయటపెడతానంటూ బెదిరించి ఈ ఏడాది ఆగస్టు 20, 21 తేదీల్లో తన నుంచి రూ.1.30 లక్షలు తీసుకున్నాడు. డబ్బులు పంపిన తర్వాత కూడా నిందితుడి నుంచి వేధింపులు ఆగలేదు.



## కేరాఫ్ కంచరపాలెం డైరెక్టర్ కొత్త మూవీ.. హీరోయిన్‌గా పుష్ప-2 ఫేమ్

కేరాఫ్ కంచరపాలెం మూవీతో సూపర్ హిట్ అందుకున్న డైరెక్టర్ వెంకటేశ్ మహా. ఈ చిత్రంతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. ఆయన తాజాగా మరో చిత్రాన్ని ప్రకటించారు. సరికొత్త కథతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. తాజా చిత్రానికి అట్టహాసం అనే టైటిల్ ఖరారు చేశారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. దీంతో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. కంచరపాలెం తరహాలోనే ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మూవీలో కేరాఫ్ కంచరపాలెం ఫేమ్ కార్తీక్ రత్నం, పుష్ప ఫేమ్ పావని కరణం ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. వీరితో దర్శకుడు వెంకటేశ్ మహా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ స్రవంతి పెపకాయల కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ మూవీని చింతా గోపాలకృష్ణ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి స్మరణ్ సంగీతం అందిస్తున్నారు. 2027 వేసవి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తెచ్చేలా ప్లాన్ చేస్తున్నారు.

# కల్ట్ బాయ్స్ రీఎంట్రీ..

## రెట్టింపు వినోదంతో 'హుషారు 2' రాక!

టాలీవుడ్ యువతను ఒక ఊపు ఊపేసిన ఐకానిక్ యూత్‌ఫుల్ ఫ్రాంచైజీ 'హుషారు' మరోసారి థియేటర్లలో సందడి చేసేందుకు సర్వం సిద్ధం చేసుకుంటోంది. 2018లో ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టించిన ఈ సినిమా, యూత్ కల్చర్‌కు కొత్త అర్ధం చెప్పింది. ఇప్పుడు అదే జోరును కంటిన్యూ చేస్తూ, దర్శకుడు శ్రీహర్ష కొనుగంటి ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'హుషారు 2'ను అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు విడుదల చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతూ, సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చింది. ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్ చూస్తేనే మేకర్స్ ఎలాంటి డిఫరెంట్ కాన్సెప్ట్‌తో వస్తున్నారో అర్థమవుతోంది. మొదటి భాగంలో ఐదుగురు స్నేహితులు తయారు చేసిన 'కబూమ్' బీరు ఉన్న ట్రక్కును కొందరు బలవంతంగా లాగుతుండగా, వారి మధ్యలో ఒక పెద్ద పాము చిక్కుకుని భయపెడుతున్నట్లుగా డిజైన్ చేశారు. ట్రక్కు కింద తాబేలు, కాస్త దూరంలో బంగారు నగల పెట్టె, వెనుక ఒక ఫ్యాక్టరీ ఉండటం ఈ పోస్టర్‌కు మరింత ఇంటెన్సిటీని తెచ్చాయి. ఇది హిందూ పురాణాల్లోని క్షీర సాగర మథనం (దేవతలు, రాక్షసులు అమృతం కోసం చేసిన మథనం)ను తలపించేలా ఉండటంతో, ఈ కథకు అమృత మథనానికి మధ్య ఉన్న లింక్ ఏంటనే క్యూరియాసిటీ ప్రేక్షకుల్లో విపరీతంగా పెరిగిపోతోంది. దీనికి సమాధానం తెలియాలంటే సినిమా విడుదల వరకు ఆగాల్సిందే. మొదటి భాగం అందించిన ఎనర్జీకి మించి, ఈ సీక్వెల్‌లో డబుల్ ఫన్, నాన్‌స్టాప్ మ్యాడ్‌నెస్‌తో పాటు సరికొత్త యూత్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఉండబోతుందని చిత్ర యూనిట్ స్పష్టం చేసింది. ఒరిజినల్ క్రియేటర్ శ్రీహర్ష కొనుగంటి మరోసారి మెగాఫోన్ పట్టుకుని ఆధునిక సంబంధాలు, కాలేజీ కుర్రాళ్ల అల్లరిని మరింత వినూత్నంగా వెండితెరపై ఆవిష్కరించనున్నారు. ఈ చిత్రంలో రాహుల్ రామకృష్ణ, అశోక్ గల్లా, రవి అంథోని, దినేష్ తేజ్, శశిధర్ కొచర్లకోట, విధి యాదవ్, అభిజ్ఞ ఉతులూరు, భగవాన్ తివారి, జతిన్ గోసామి, రజయ్ రోవన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సాంకేతిక నిపుణుల విషయానికొస్తే.. కేవ్‌మ్యాన్ స్టోరీస్, హెచ్‌కె ఫిల్మ్స్, కలియుగ వారధి క్రియేషన్స్ సంయుక్తంగా ఈ సినిమాను అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. రాహుల్ వర్మ, కె.వీణా రాణి, కె.హనుమంత్ రాజు నిర్మాతలుగా వ్యవహరిస్తుండగా, కోమటిరెడ్డి శరణ్ రెడ్డి సహ నిర్మాతగా ఉన్నారు. సినిమాకి సన్నీ ఎం.ఆర్ సంగీతం అందిస్తుండగా, రామ్ మిర్యాల అడిషనల్ మ్యూజిక్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. జి.శ్రీనివాస్ రెడ్డి సినిమాటోగ్రఫీ, విజయ్ వర్ధన్ కావూరి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం సినిమా ప్రధాన షూటింగ్ షెడ్యూల్స్ అన్నీ విజయవంతంగా పూర్తి చేసుకుని, శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటోంది. ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని పంచేందుకు ప్లాన్ చేస్తున్న మేకర్స్, ఈ ఏడాది చివరి నాటికి సినిమాను గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.






## రవితేజ సినిమాలో జేడీ చక్రవర్తి.. కాకపోతే 26 ఏళ్ల తర్వాత మారిన సీన్ !

సినీ పరిశ్రమలో కాలం ఎవరిని ఎప్పుడు ఎక్కడ నిలబెడుతుందో చెప్పడం కష్టం. ఒకప్పుడు చిన్న పాత్రల్లో కనిపించిన నటులే తర్వాత స్టార్ హీరోలుగా ఎదుగుతుంటారు. అలాగే స్టార్ హీరోలుగా ఉన్నవారు కాలక్రమంలో విభిన్నమైన పాత్రలు చేస్తూ తమ కెరీర్‌ను కొనసాగిస్తుంటారు. ఇప్పుడు టాలీవుడ్‌లో వినిపిస్తున్న ఓ ఆసక్తికరమైన కాంబినేషన్ కూడా ఇదే విషయాన్ని గుర్తు చేస్తోంది. మాస్ మహారాజా రవితేజ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాలో సీనియర్ నటుడు జేడీ చక్రవర్తి కీలక పాత్రలో కనిపించనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే.. దాదాపు 26 ఏళ్ల తర్వాత రవితేజ, జేడీ చక్రవర్తి ఒకే సినిమాలో మరోసారి కలిసి కనిపించబోతున్నారు. అయితే ఈసారి మాత్రం అప్పటి పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. రవితేజ ఇప్పుడు టాలీవుడ్‌లో మాస్ మహారాజాగా ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకోగా.. జేడీ చక్రవర్తి కీలక పాత్రలు, ప్రతినాయక పాత్రలతో ప్రేక్షకులను మెప్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. 1999లో ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన 'ప్రేమకు వేళాయెరా' సినిమా అప్పట్లో మంచి విజయాన్ని అందుకుంది. ఆ సమయంలో జేడీ చక్రవర్తి స్టార్ హీరోగా వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. అదే సినిమాలో రవితేజ మాత్రం చిన్న సహాయ పాత్రలో కనిపించారు. ఆ తర్వాత రవితేజ కెరీర్ క్రమంగా మరో మలుపు తిరిగింది. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన 'ఇట్లు శ్రావణి సుబ్రమణ్యం' మొదట జేడీ చక్రవర్తి వద్దకు వెళ్లినప్పటికీ.. చివరకు రవితేజ హీరోగా ఆ సినిమా తెరకెక్కింది. ఈ చిత్రం రవితేజ కెరీర్‌కు కీలకమైన మలుపుగా నిలిచింది. 2007లో శ్రీను వైట్ల దర్శకత్వంలో వచ్చిన 'దుబాయ్ శీను'లో రవితేజ అప్పటికే పూర్తిస్థాయి స్టార్ హీరోగా ఎదిగారు. అదే సినిమాలో జేడీ చక్రవర్తి ఫ్లాష్‌బ్యాక్‌కు సంబంధించిన చిన్న పాత్రలో కనిపించారు. ఇలా ఇద్దరి కెరీర్ ప్రయాణాన్ని గమనిస్తే.. కాలంతో పాటు వారి స్థానాలు ఎలా మారాయో స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పుడు మరోసారి వీరిద్దరూ ఒకే సినిమాలో కనిపించనున్నారనే వార్త రావడంతో అభిమానుల్లో ఆసక్తి మొదలైంది. ముఖ్యంగా జేడీ చక్రవర్తి రవితేజకు ఎదురుగా ప్రతినాయకుడి పాత్రలో కనిపిస్తే.. ఈ కాంబినేషన్ మరింత ప్రత్యేకంగా మారే అవకాశం ఉంది. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమాకు 'తులాభారం' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. రవితేజ ఇంతకుముందు చేయని తరహాలో హారర్, కామెడీ, సస్పెన్స్ థ్రిల్లర్ అంశాలను కలిపి ఈ కథను రూపొందిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. వివేక్ ఆత్రేయకు ఉన్న ప్రత్యేకమైన హ్యూమర్‌తో పాటు మైండ్ గేమ్ తరహా కథనాన్ని రవితేజ ఎనర్జీకి జోడించి ఈ సినిమాను తెరకెక్కించనున్నట్లు సమాచారం. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే అంచనాలు ఏర్పడుతున్నాయి. ఈ చిత్రంలో ప్రియాంక అరుళ్ మోహన్, అనస్వర రాజన్ కథానాయికలుగా నటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇద్దరి పాత్రలకు కథలో ప్రాధాన్యత ఉంటుందని సమాచారం. ఇప్పటికే వీరి కాంబినేషన్ కూడా సినిమాపై ఆసక్తిని పెంచుతోంది.

# శ్రీవిష్ణు 'కామ్రేడ్ కళ్యాణ్' ట్రైలర్ విడుదల..

## థియేటర్లలో నవ్వులు గ్యారెంటీ!




టాలీవుడ్ హీరో శ్రీవిష్ణు నటిస్తున్న తాజా చిత్రం 'కామ్రేడ్ కళ్యాణ్'. ఈ సినిమా మేకర్స్ అఫీషియల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. జానకిరామ్ మర్ల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మహిమా నంబియార్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్ సమర్పిస్తున్న ఈ సినిమాను కోన ఫిల్మ్ కార్పొరేషన్, స్కంద వాహన మోషన్ పిక్చర్స్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు. 1990ల కాలం నాటి ఆంధ్ర-ఒడిశా సరిహద్దు మాడుగుల గ్రామం నేపథ్యంలో సాగే ఈ కథ, పూర్తి స్థాయి పీరియాడికల్ యాక్షన్-కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది. శ్రీవిష్ణు తనదైన శైలిలో వినోదం పండిస్తూనే, సరికొత్త షేడ్స్‌లో ప్రేక్షకులను అలరించనున్నారు. ఈ చిత్రానికి విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తుండగా, ఇటీవల సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా ఖూా 16ం సర్టిఫికెట్‌ను సొంతం చేసుకుంది. భారీ అంచనాల నడుమ ఈ చిత్రం అక్టోబర్ 9న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512